




# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కర్నూలు నంద్యాల

గురువారం। 03 జూలై 2025

పేజీలు 8


# తొలిరోజు 'తొలి అడుగు'

- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జనంలోకి తెలుగుతమ్ముళ్లు
- సంక్షేమ..అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించిన నేతలు

2లో

- పాల్గొన్న మంత్రులు టీజీ.ఫరూక్,బిసి.జనార్ధన్‌రెడ్డి
- ఏడాది పాలనలో ప్రజలు ఆనందంతో ఉన్నారంటూ వ్యాఖ్యలు

**కర్నూలు, మేజర్‌న్యూస్‌బ్యూరో :** రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తోన్న 'సుపరిపాలన–తొలి అడుగు'కార్యక్రమానికి ఉమ్మడి జిల్లాలోని మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్యేలు, తెదేపా నేతలు బుధవారం శ్రీకారం చుట్టారు. మంత్రులు టి.జి.భరత్, ఎన్ఎండి ఫరూక్, బిసి జనార్ధన్‌రెడ్డికర్నూలు,నంద్యాల,కోవెలకుంట్లలో పర్యటించారు. కర్నూలు ఎంపి బస్తిపాటి నాగరాజు కర్నూలు నగరంలో టీజీ భరత్‌తో కలిసి పర్యటించారు. నంద్యాల ఎంపి బైరెడ్డి శబరి కూడా నంద్యాల పార్లమెంట్ నియోజక వర్గంలో పర్యటించారు.

మిగతా 2లో



ప్రజలకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న మంత్రి టీజీ.భరత్



ప్రజలకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న మంత్రి ఎన్.ఎం.డి ఫరూక్



సూపర్ సిక్స్ పథకాలపై మహిళలకు అవగాహన కల్పిస్తున్న మంత్రి

## విజయవాడకు విమానం

- ప్రారంభమైన సర్వీసులు
- పాల్గొన్న మంత్రులు, ప్రజాప్రతినిధులు
- వర్చువల్‌గా సేవలను ప్రారంభించిన కేంద్ర విమానాయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు
- తొలి ప్రయాణికుడు భీమప్పకు బోర్డింగ్ పాస్ అందించిన నేతలు



2లో

ప్రయాణానికి సిద్ధంగా ఉన్న విమానం దృశ్యం

విద్యుత్ శాఖ డీఈ ఇంట్లో

## ఏసీబీ సోదాలు




రికార్డులను తరలిస్తున్న దృశ్యం

- పలు కీలక పత్రాలు స్వాధీనం
- డీఈ పై ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదు
- ఏసీబీ డీఎస్పీ సోమన్న వెల్లడి..

2లో

## ముసురేసిన ఆకాశం



- జల్లులతో కూడిన వర్షం రైతన్నల హర్షం
- శ్రీశైలం,తుంగభద్ర డ్యాంలకు భారీగా వరదనీరు

2లో

**కర్నూలు, మేజర్‌న్యూస్‌బ్యూరో :** తుఫాన్ ప్రభావం కారణంగా జిల్లా వ్యాప్తంగా రెండు రోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. బుధవారం ఉదయం కాస్త తెరిపినిచ్చినా ఆకాశం ముసురు వీడలేదు. సాయంకాలం నుండి

మిగతా 2లో

## ప్రజలు సంతృప్తిగా ఉన్నారు

- సూపర్‌సిక్స్ అమలు పై వైకాపా తప్పుడు ప్రచారం
- పెద్ద ఎత్తున పరిశ్రమలు వస్తున్నాయి..
- ఓర్వకల్లు ఇండస్ట్రీయల్ హబ్‌కు భారీ పరిశ్రమలు
- చంద్రబాబు పై నమ్మకంతో ఆంధ్రకు వస్తున్న పారిశ్రామికవేత్తలు

7లో



ప్రజలకు పథకాల గురించి వివరిస్తున్న మంత్రి టీజీ భరత్

సుపరిపాలనలో

## తొలి అడుగు

- 80 శాతం హామీలను నెరవేర్చాం
- రాష్ట్ర న్యాయ ,మైనార్టీ శాఖ మంత్రి ఎన్.ఎం.డి ఫరూక్

6లో



ప్రభుత్వ సంక్షేమ పథకాల కరపత్రాన్ని అందజేస్తున్న మంత్రి ఫరూక్

## అభివృద్ధి సంక్షేమం మా ధ్యేయం

- రాష్ట్ర రోడ్లు,భవనాల శాఖ మంత్రి బిసి.జనార్ధన్‌రెడ్డి
- సొంత నిధులతో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు

7లో



గుళ్లదుర్తిలో మాట్లాడుతున్న మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి

సూర్య
గురువారం | 03 జూలై 2025

**కాంట్రాక్టు ఉద్యోగ ప్రకటన**

నంద్యాల జిల్లా 220/KV CBD Gang/132KV Telecom Srisailam, AP Transco నందు పొరుగుసేవ పద్ధతితో పని చేయుటకు అవుట్ సోర్సింగ్ సిబ్బంది కావలెను.

High Skilled qualification 10th Class and ITI Electricals & Electronics (Telecom) (Skilled) పైన తెలిపిన కేవలం అవుట్ సోర్సింగ్ పద్ధతిలోనే నియమించబడును. ఇది కేవలం తాత్కాలికం మాత్రమే. వాటిని భర్తీ చేయుటకు గాని, మార్పు చేయుట గాని, పూర్తిగా రద్దు చేయుటకు గాని కాంట్రాక్టర్‌కే ఉండును. అభ్యర్థులు వారి బయోడేటా, ధృవీకరించిన విద్యార్హత పత్రములతో మీ సేవ ద్వారా జారీ చేయబడిన ఇతర ధృవపత్రములవలన జతచేసి కవర్‌పైన ఉద్యోగం పేరు వ్రాసి సీల్డు కవరు ద్వారా క్రింద తెలిపిన అడ్రసుకు పంపవలెను. స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వబడును. (ROR Point BC,D) 18-7-2025 తేదిలోపున ఈ క్రింది అడ్రసుకు దరఖాస్తులు అందజేయగలరు.

M/s. Katakam Infra Projects Pvt Ltd.,
ఎస్.లక్ష్మి రెడ్డి,
87/508-4, శ్రీనగర్ కాలనీ,
కర్నూలు-518002

# తొలిరోజు 'తొలి అడుగు'

(మొదటి పేజీ తరువాయి)

కర్నూలు, నంద్యాల తెదేపా అధ్యక్షులు తిక్కారెడ్డి, మల్లెల రాజశేఖర్‌లు తమతమ జిల్లాల్లో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యేలు జయనాగేశ్వరరెడ్డి, కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి, దస్తగిరి, గిత్త జయసూర్య, బుడ్డా రాజశేఖరరెడ్డి, భూమా అఖిలప్రియ, గౌరు చరిత, కెడిసిసి బ్యాంక్ చైర్మన్ ఎదురూరు విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు సుపరిపాలన-తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రజలను కలిసి తమ ప్రభుత్వం ఏడాదిలో చేపట్టిన సంక్షేమ-అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 4వేల రూపాయల పెన్షన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమేనని వారు చెప్పారు. పాఠశాలకు వెళుతున్న పిల్లలందరికీ తల్లికి వందనం పేరు మీద 15వేల రూపాయలు ఖాతాల్లో వేశామని వారు వివరించారు. త్వరలో మహిళలు ఆర్టీసి బస్సుల్లో ఉచితంగా తిరిగే కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామని వారు చెప్పారు. గ్యాస్ సిలిండర్ ఉచితంగా ఇస్తున్నామని, నిరుద్యోగ భృతి కూడా ఇవ్వబోతున్నామని వారు చెప్పారు. రాష్ట్రంలో చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత పెద్ద ఎత్తున పరిశ్రమలు వస్తున్నాయని, పోలవరం ప్రాజెక్టును 2027 నాటికి పూర్తి చేస్తామని, రాజధాని నిర్మాణ పనులు వేగవంతంగా సాగుతున్నాయని, అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని వారు చెప్పారు. ఇంటింటికి వెళ్లిన సమయంలో ప్రభుత్వంపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారన్నది స్పష్టమైందని మంత్రి టి.జి.భరత్ చెప్పారు. వైకాపా సూపర్‌సిక్స్ పథకాల అమలుపై అవాకులు, చవాకులు పేలుతోందని, గత ఐదేళ్ల పాలన అరాచక పాలన అని ఆయన అన్నారు. సుపరిపాలన - తొలి అడుగు కార్యక్రమం లో అర్హత ఉన్నా పెన్షన్ రావడం లేదని, తమ ఇంట్లో కొందరికి తల్లికి వందనం కింద డబ్బు అందలేదని, ఇళ్ల స్థలాలు ఇప్పించాలంటూ ఆయా నేతలకు ప్రజలు విజ్ఞప్తి చేశారు. తనకు అర్హత ఉన్నా పెన్షన్ అందడం లేదని, తనకు పెన్షన్ ఇప్పించాల్సిందేనంటూ కర్నూలులో బుధవారపేటలో ఒక వృద్ధురాలు మంత్రి టిజి భరత్‌ను కోరారు. తొలి రోజు పర్యటనలో పెన్షన్ల సమస్య ఉందన్న విషయం స్పష్టమైంది. అలాగే తల్లికి వందనం కింద అర్హత ఉన్నా కొంత మందికి డబ్బు అకౌంట్లలో జమ కాలేదన్నది నేతల దృష్టికి వచ్చింది. అయితే త్వరలోనే అర్హులైన వారందరికీ డబ్బు వస్తుందని ప్రజలకు సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. నెల రోజుల పాటు ప్రజాప్రతినిధులు ప్రతి రోజూ తమతమ నియోజకవర్గాల్లో పర్యటించబోతున్నారు. ప్రభుత్వంపై పూర్తి స్థాయిలో జనం సంతృప్తిగా ఉన్నారా? ఎక్కడైనా అసంతృప్తి ఉందా? అన్నది నెల రోజుల తర్వాత స్పష్టమవుతుంది.

# విజయవాడకు విమానం


వర్చువల్ విధానంలో విమాన సర్వీస్‌ను ప్రారంభిస్తున్న కేంద్ర మంత్రి


తొలి ప్రయాణికుడు భీమప్పకు బోర్డింగ్ పాస్ అందించిన నేతలు

**కర్నూలు/ఓర్వకల్లు, మేజర్ న్యూస్బ్యూరో:** కేంద్ర విమానయాన శాఖ ప్రకటించిన మేరకు బుధవారం కర్నూలు జిల్లా ఓర్వకల్లు విమానాశ్రయం నుండి రాష్ట్ర రాజధాని విజయవాడకు విమానం ఎగిరింది. కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు వర్చువల్‌గా విమాన సర్వీసులను ప్రారంభించగా, రాష్ట్ర మంత్రులు టి.జి.భరత్, బిసి జనార్ధన్‌రెడ్డి, కర్నూలు, నంద్యాల పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు, బైరెడ్డి శబరి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత కార్యక్రమంలో పాల్గొన్నారు. విజయవాడ నుండి ఓర్వకల్లు, ఓర్వకల్లు నుండి విజయవాడకు వారంలో మూడు రోజుల పాటు విమానయాన సర్వీసులు దీంతో అందుబాటులోకి వచ్చాయి. విజయవాడకు విమాన సర్వీసు కావాలని చాలా కాలంగా డిమాండ్ ఉన్నా ఇటీవల రాష్ట్ర మంత్రి టి.జి.భరత్ కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్‌నాయుడును కలిసి చేసిన విజ్ఞప్తి ఫలించింది. విజయవాడ నుండి మధ్యాహ్నం బయల్దేరిన ఇండిగో విమానం సాయంకాలం 4 గంటలకు ఓర్వకల్లు విమానాశ్రయం చేరుకుంది. కర్నూలు నుండి విజయవాడకు విమాన టికెట్ తీసుకున్న భీమప్పకు నేతలు బోర్డింగ్ పాస్ అందించి అభినందించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ ఓర్వకల్లు నుండి విజయవాడకు విమాన సర్వీసులు అందుబాటులోకి రావడంతో రాజధానికి సులభంగా వెళ్లి వచ్చే సౌకర్యం వచ్చిందని చెప్పారు. ఓర్వకల్లు పారిశ్రామిక ప్రాంతంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో విమాన సర్వీసులు పారిశ్రామికవేత్తలకు ఉపయోగకరంగా ఉంటాయని, త్వరలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు కాబోతోందని జడ్జిలకు కూడా ఇక్కడకు వచ్చి వెళ్లేందుకు సౌకర్యంగా ఉంటుందని వారు చెప్పారు. ప్రతి రోజూ విజయవాడకు ఇక్కడి నుండి విమానాలు నడపాలని కేంద్రవిమానయాన శాఖను కోరామని, అది కూడా అందుబాటులోకి వస్తుందని వారు చెప్పారు. కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా విమాన సర్వీసులను పెంచుతున్నామని, స్థానిక నేతల కోరిక మేరకు రాష్ట్ర రాజధానికి వెళ్లేందుకు వీలుగా ఓర్వకల్లు విమానాశ్రయం నుండి విమాన సర్వీసులు అందుబాటులోకి తెచ్చామని, రద్దీని బట్టి ప్రతి రోజూ సర్వీసులు నడిపే ప్రయత్నం చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నవ్య పాల్గొన్నారు.

# మొక్కజొన్న మినుములో కలుపు నివారణ చర్యలు



**చాగలమర్రి ,మేజర్ న్యూస్ :** మండలంలోని చాగలమర్రి మరియు మద్దూరు గ్రామాలలో స్థానిక మండల వ్యవసాయ అధికారి రంగ నేతాజి మరియు జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి హేమ సుందర్ రెడ్డి ఆధ్వర్యంలో పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి.ఆర్.సి ఎ.ఓ హేమ సుందర రెడ్డి మాట్లాడుతూ మొక్కజొన్న, మినుము పంటలలో తీసుకోవలసిన సమగ్ర కలుపు యాజమాన్యం, ఎరువుల యాజమాన్యం గురించి వివరించడం జరిగింది.అదే విధంగా మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు తీవ్ర నష్టం కలిగిస్తున్నందున సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపడితేనే ఫలితం ఉంటుందని ముఖ్యంగా పంట మొదటి 45-50రోజులు కత్తెర పురుగును నివారించ గలిగినప్పుడు అధిక దిగుబడులు సాధించవచ్చునని తెలిపారు. మినుములో పల్లాకు తెగులు కలుపు మొక్కల ద్వారా వ్యాప్తిచెందే వైరస్ ద్వారా సంక్రమిస్తుంది కనుక వీలైనంత వరకు కలుపు నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు. ఎ.ఓ రంగ నేతాజి మాట్లాడుతూ అన్నదాతా సుఖీభవ ఈ కే.వై.సి చెయించుకోని రైతులు త్వరగ పూర్తి చేసుకోవాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఇతర రైతులు పాల్గొన్నారు.

# లైసెన్స్ ఉన్న వారి వద్దనే మద్యం కొనుగోలు చేయాలి

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** మద్యం దుకాణాలకు సంబంధించి లైసెన్స్ పొందిన రీటైల్ మద్యం దుకాణాల నుంచే మద్యం కొనుగోలు చేయాలని కోవెలకుంట్ల ఎక్సైజ్ ఎస్ఐ సందీప్‌కుమార్ యాదవ్ తెలిపారు. లైసెన్స్‌లేని వ్యక్తులు, అనధికార వ్యక్తుల వద్ద నుంచి మద్యం కొనుగోలు చేయడం చాలా ప్రమాదకరమని, అటువంటి వారి వద్ద మద్యం నకిలీది కావచ్చునని అన్నారు. వివాహాలు, పార్టీలు, ఇతర సామూహిక వేడుకల సందర్భాలలో మద్యంను తగ్గింపు ధరలకు సరఫరా చేస్తామని చెప్పేవారు ప్రజలను మోసం చేసే అవకాశం ఉందని అన్నారు. అలాంటి వారు సరఫరా చేసే నకిలీ మద్యం ఆరోగ్యానికి తీవ్రమైన హానిని కలిగించవచ్చునని, కొన్ని సందర్భాలలో మరణానికి కూడా దారి తీసే అవకాశం ఉందని అన్నారు. అటువంటి అనుమానిత వ్యక్తుల వివరాలను వెంటనే ఎక్సైజ్ శాఖకు తెలియజేయాలని కోరారు.సమాచారం టోల్ ఫ్రీ నంబరు 14405 కానీ, జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి నంబర్ 8008828467 నంబర్‌కు తెలియజేయాలని కోరారు.

# ముసురేసిన ఆకాశం

(మొదటి పేజీ తరువాయి)

చిరు జల్లులతో కూడిన వర్షం కురుస్తోంది. మే నెలాఖరు, జూన్ నెలలో కురిసిన వర్షాలతో పొలాలను దుక్కిదున్నిపెట్టుకున్న రైతన్నలు విత్తనాలు వేసేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే కొందరు రైతులు విత్తులు విత్తారు. సమయానికి వర్షాలు రావడంలో రైతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో రైతులు పొలాల్లో బిజీ అయ్యారు. మరోవైపు శ్రీశైలం, తుంగభద్ర జలాశయాల్లోకి వరదనీరు పోటెత్తుతోంది. కృష్ణా, తుంగభద్ర నదులు వరదనీటితో పరవళ్లు తొక్కుతున్నాయి. తెలంగాణాలోని జూరాల నుండి కృష్ణమ్మ శ్రీశైలం వైపుగా దూసుకు వస్తోంది. 885 అడుగుల మేర నీటిని నిల్వ ఉంచే సామర్థ్యం ఉన్న శ్రీశైలం జలాశయంలో ప్రస్తుతం 875.60 అడుగులకు వరదనీరు చేరింది. 215 టిఎంసిలకు గాను 166.3148 టిఎంసిల నీరు నిల్వ ఉంది. జూరాల నుండి విద్యుత్ ఉత్పత్తి అనంతరం 31,380 క్యూసెక్కులు, స్పిల్ వే ద్వారా 32,650 క్యూసెక్కుల వరద నీరు శ్రీశైలం చేరుకుంటోంది. శ్రీశైలానికి భారీగా వరదనీరు వచ్చి చేరుతుండడంతో రెండు తెలుగు రాష్ట్రాలు విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించాయి. కుడి విద్యుత్ ఉత్పత్తి కేంద్రం నుండి 27,708 క్యూసెక్కులు, ఎడమ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం నుండి 35,315 క్యూసెక్కులు విద్యుత్ ఉత్పత్తి కోసం వినియోగించుకుని నాగార్జునసాగర్‌కు నీటిని పంపిస్తున్నారు. శ్రీశైలంలో నీటి మట్టం 875 అడుగులకు చేరుకోవడంతో పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ నుండి రాయలసీమకు నీటిని మళ్లించే అవకాశం ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం ఆ వైపుగా చర్యలు తీసుకోలేదు. విద్యుత్ ఉత్పత్తి పేరుతో వచ్చిన నీటిని వచ్చినట్లుగా దిగువకు విడుదల చేస్తున్నారు. ఇది గతంలోనూ జరిగింది. ఫలితంగా రాయలసీమకు కృష్ణాజలాలు అందకుండా పోయాయి. ఇప్పుడు మళ్లీ అదే పరిస్థితి పునరావృతమవుతున్నట్లు కనిపిస్తోంది.

తుంగభద్ర డ్యాంకు వరదనీరు పోటెత్తుతుండడంతో బుధవారం ఉదయం 14, 15 గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. 105.788 టిఎంసిల నీటి నిల్వ సామర్థ్యం ఉన్న తుంగభద్ర డ్యాంలో ప్రస్తుతం 77.144 టిఎంసిల నీరుంది. డ్యాంలోకి 32,767 క్యూసెక్కుల వరద నీరు చేరుతుండగా, రెండు గేట్ల ద్వారా 4,200 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో డ్యాంలోకి నీటి ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. తుంగభద్ర నది నుండి కూడా సుంకేసులకు వరదనీరు చేరనుండడంతో ఇక్కడి నుండి కూడా శ్రీశైలం జలాశయానికి వరదనీరు చేరే అవకాశం ఉంది.

# విద్యుత్ శాఖ డీఈ ఇంట్లో ఏసీబీ సోదాలు

**నంద్యాల , మేజర్‌న్యూస్ బ్యూరో:** ఈ ఏడాది మే నెలలో లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడిన విద్యుత్ శాఖ డీఈ రవికాంత్ చౌదరి ఇంట్లో అవినీతి నిరోధక శాఖ అధికారులు రెండవ సారి సోదాలు చేశారు. పలు కీలక పత్రాలను, కంప్యూటర్లను, ప్రింటర్లను స్వాధీనం చేసుకున్నారు. డీఈపై ఆదాయానికి మించిన ఆస్తుల కేసును నమోదు చేసిన ఏసీబీ అధికారులు విచారణలో భాగంగా సోదాలు చేశారు. వివరాల్లోకి వెళ్తే ఆళ్ళగడ్డ నియోజకవర్గం రుద్రవరం మండలం చిన్నకంబలూరు గ్రామంలో రూ.30 వేల లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు డీఈ పట్టుబడ్డారు. అప్పట్లో రైతునగరంలోని ఆయన ఇంట్లో సోదాలు చేశారు. ఒక బ్యాంక్‌లో లాకర్ నుంచి 2.820 కిలోల బంగారాన్ని స్వాధీనం చేసుకున్న విషయం పాఠకులకు విధితమే. అప్పట్లో వాటి విలువ రూ.2.70 కోట్లు ఉంటుందని అధికారులు భావించారు. ఏసీబీ శాఖ విచారణలో పలు ఆసక్తికరమైన అంశాలు బయటపడటంతో ఆయనపై మరో కేసును నమోదు చేశారు. ఆ కేసు విచారణలో భాగంగా బుధవారం ఆయన ఇంట్లో డీఎస్పీ సోమన్న ఆధ్వర్యంలో సోదాలు నిర్వహించారు. డీఎస్పీ మాట్లాడుతూ ఆయనపై నమోదైన మరో కేసు విచారణలో భాగంగా సోదాలు చేసి కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. విచారణలో లభ్యమైన అంశాలపై నివేదికను కోర్టుకు సమర్పించనున్నట్లు తెలిపారు.



మాట్లాడుతున్న డీఎస్పీ సోమన్న


డీఈ రవికాంత్ చౌదరి

# నాణ్యమైన మందులను ప్రజలకు అందించాలి



కాత్యాయిని మెడికల్స్ అండ్ సర్జికల్స్ దుకాణాన్ని ప్రారంభిస్తున్న మంత్రి ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల కల్చరల్,మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని గాంధీచౌక్‌లో బుధవారం శ్రీకాత్యాయని మెడికల్స్ సర్జికల్స్ అధునాతన మందుల దుకాణాన్ని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డిలు ప్రారంభించారు. ఈకార్యక్రమంలో కాత్యాయని మెడికల్స్ అధినేత, సెవెన్‌హిల్స్ ఆసుపత్రి చైర్మన్ మారుతికుమార్ పాల్గొన్నారు. అనంతరం మంత్రి ఫరూక్ మాట్లాడుతూ మారుతి కష్టపడే మనస్తత్వమే వారిని ఈ స్థాయికి తెచ్చిందని తెలిపారు. అతి తక్కువ ధరకే మన్నికైన నాణ్యమైన మందులను అందుబాటులోకి తెచ్చామని ప్రజలు షాపును తప్పకుండా సందర్శించాలన్నారు. ఈసందర్భంగా పెద్దకొట్టాల గ్రామానికి చెందిన వైష్ణవి అనే చిన్నారికి రెడ్‌క్రాస్ వైస్ చైర్మన్ మారుతికుమార్ విరాళంగా అందజేసిన వీల్‌చైర్‌ను మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్, పట్టణ అధ్యక్షుడు ఖలీల్, కౌన్సిలర్ శ్యాంసుందర్‌లాల్, శ్యాంసుందర్‌గుప్త, రెడ్‌క్రాస్ చైర్మన్ దస్తగిరి, జనసేన నాయకులు సుధామోహన్‌రెడ్డి పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.



వైష్ణవి అనే చిన్నారికి వీల్‌చైర్‌ను అందజేస్తున్న మంత్రి

# రాఘవేంద్ర స్వామి మఠం పేరుతో మోసం

**– సురేష్ పై పోలీసులకు ఫిర్యాదు**

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** సురేష్ అనే అనుమానితుడు శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంకు హెలికాప్టర్ కొనుగోలు చేస్తామని భక్తుల నుంచి రూ.కోట్లు అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నాడని మఠం మేనేజర్ శ్రీనివాసరావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బెంగుళూరు, మైసూరు జాతీయ రహదారిని అనుకొని రాంనగర్, అసాన్ జిల్లా వద్ద 252 అడుగుల విగ్రహ నిర్మాణం కోసం భక్తుల నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నాడు. ఇతనికి శ్రీ రాఘవేంద్ర స్వామి మఠానికి ఏలాంటి సంబంధం లేదని శ్రీ మఠం మేనేజర్ తెలిపారు.

# కౌలు రైతులు తప్పనిసరిగా కౌలు కార్డు పొందాలి

**దొర్నిపాడు,మేజర్‌న్యూస్ః** కౌలు రైతులు తప్పనిసరిగా కౌలు కార్డ్స్ పొందాలని మండల వ్యవసాయ అధి,కారిని విప్రమీల రైతులకు సూచిం చారు బుధవారం మండల పరిధిలోని గుండుపాపల గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారిని విప్రమీల ఆధ్వర్యంలో నిర్వహించడం జరి గింది ఈ సందర్భంగా ఏఓ ప్రమీల మాట్లాడుతూ భూమిలేని రైతులు తప్పనిసరిగా కౌలు గుర్తి ంపు కార్డు పొందాలని ఈ గుర్తింపు కార్డు ద్వారా ఎప్పుడైనా ప్రకృతి వై పరిత్యం వల్ల పంట నష్టం జరిగితే నష్టపరిహారం పొందవచ్చు మరియు మద్దతు ధర కు పంటలను విక్రయిం చవచ్చు మరియు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా కౌలు రైతులు పంట సహాయం పొందవ చ్చు అని కౌలు కార్డు సంబంధిత వి,ఆర్,ఓ ద్వారా పొందవచ్చు అని ఆమె అన్నారు అనంతరం గ్రామంలో మినుము పంటను పరిశీలించి మట్టి ఆధారంగా ఎరువులను ఉపయోగించుకో వాలని మరియు పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని రైతులకు సూచించారు మండల వ్యవసాయ అధికారిని విప్రమీల వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు



రైతులతో మాట్లాడుతున్న ఏఓ ప్రమీల

# రాయలసీమ రైతుల పట్ల చిన్నచూపు

**– జడ్‌పి ఛైర్మన్ వై.పాపిరెడ్డి**



మాట్లాడుతున్న జడ్‌పి ఛైర్మన్ పాపిరెడ్డి

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** శ్రీశైలం డ్యాంలో 875అడుగుల నీట మట్టంఉన్నా రాయలసీమ రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, ప్రభుత్వం కూడా చిన్నచూపు చూస్తుందని కర్నూలు జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం జడ్‌పి చైర్మన్ తన చాంబర్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. శ్రీశైలం డ్యాంలో ప్రస్తుతం 875అడుగుల నీటిమట్టంతో 165టిఎంసిల నీరు నిల్వ ఉందన్నారు. 850అడుగుల నీటి మట్టం ఉంటే పోతిరెడ్డిపాడుకు నీటిని విడుదల చేయాలని 800నీటిమట్టం ఉంటేనే హంద్రీనీవాకు నీటిని విడుదల చేసే నిబంధన ఉందని తెలిపారు. కానీ అధికారులు 875అడు గులు చేరినా నీటిని విడుదల చేయక పోవడానికి కారణమేంటో తెలియాల్సి ఉందన్నారు. కర్నూలు జిల్లాలో 4లక్షల హెక్టార్లలో ఖరీఫ్‌లో పంట సాగవుతుందని ఇప్పటికే లక్ష హెక్టార్లకుపైనే సాగు అయ్యిందన్నారు. నంద్యాల జిల్లాలో 20వేల ఎక రాలపైనే సాగు అయ్యిందని తెలిపారు. చుక్క నీటి నిల్వ ఉన్నా హంద్రీనీవాకు, పోతి రెడ్డిపాడుకు, ఎస్ఆర్‌బిసికి నీటి నిల్వ చేయకపోవడం సీమ రైతాంగాన్ని అన్యా యం చేయడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. ఎడమ వైపున కల్వకుర్తి విద్యుత్ ఉత్పత్తి ద్వారా తెలంగాణ ప్రభుత్వం నీటిని వినియోగిస్తున్నారని తెలిపారు. సీమ రైతులు 40టిఎంసిలు వినియోగించుకునే హక్కు ఉందని అయినా అధికారులు నీటిని విడుదల చేయడం లేదన్నారు. మన అధికారులు తెలంగాణ ప్రభుత్వానికి ఉపయోగపడుతున్నారా.. లేదా కింద ఉన్న సర్కార్ జిల్లాలకు ప్రయోజనం కలిగించా లనుకుంటున్నారా.. అని విమర్శించారు. ఇప్పటికైనా నీటిని విడుదల చేసి సీమ రైతాంగాన్ని కాపాడాలని, చెరువులు, రిజ ర్వార్లను నింపాల్సిన అవసరం ఉందన్నారు.

# వైసిపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



కార్యకర్తలను కలిసిన మోహన్‌బాబు, నెహమియ

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్ :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కర్నూలు మండల కన్వీనర్ పేరపోగు మోహన్‌బాబు, కర్నూలు మండల వైస్ ఎంపిపి నెహెమియలు అన్నారు. కోడుమూరు మాజీ కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, కోడుమూరు వైసిపి ఇంచార్జ్ డాక్టర్ ఆదిమూలపు సతీష్‌ల ఆదేశాల మేరకు బుధవారం గార్గేయపురం గ్రామంలో సర్పంచ్, ఎంపిటిసిలు, వైసిపి నాయకులు, కార్యకర్తలను కలిసి గ్రామ కమిటీలను వేయడం జరిగింది. రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్లకు సంసిద్ధంగా ఉండాలని పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేయాలని సూచించారు. గార్గేయపురం సురేష్, ఎంపిటిసి, వి రామకృష్ణ యాదవ్, కోడుమూరు ఎంప్లాయిస్ పెన్షన్ విభాగం అధ్యక్షులు గౌతమ్, రియాజ్, అజీజ్, మాజీ సర్పంచ్ యేసేపు, రెడ్డిపోగు చందు, సుభాన్ భాష, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించండి

**– సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు పాటించండి**

**– అధికారులకు ఎంపీపీ బుడ్డారెడ్డి యశశ్విని సూచన**




సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది మండలంలోని అన్ని గ్రామాలలో నెలకొన్న సమస్యలను అధికారులు వెంటనే పరిష్కార మార్గం చూపాలని ఎంపీపీ బుడ్డారెడ్డి యశశ్విని సూచించారు. బుధవారం తిమ్మాపురంలో మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమైందని, ప్రాణాంతక వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున డ్రైనేజీ సమస్యలు పరిష్కరిస్తూ, త్రాగునీటి ట్యాంకులను శుభ్రపరుస్తూ, దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం ఆయా శాఖల అధికారులు తమ నివేదికలను సమర్పించారు. మండలంలో నెలకొన్న సమస్యలపై సర్పంచ్‌లు, ఎంపీటీసీలు సమావేశ దృష్టికి తీసుకొని వచ్చారు. గ్రామాలలో వీధి దీపాల సమస్య ఉందని, మరమ్మత్తులు చేపట్టాలని అన్నారు. విద్యుత్ ఏఈ మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రజలు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. సకాలంలో విద్యుత్ బిల్లులు చెల్లించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సోలార్ పవర్ యూనిట్‌ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. డీఆర్‌వో హైమావతి అడవుల సంరక్షణకు అందరూ సహకరించాలని అన్నారు. వన్య ప్రాణుల సంఖ్య నల్లమలలో బాగా పెరిగిందని, వాటి సంరక్షణ అందరి బాధ్యత అని అన్నారు. వైద్యాధికారులు ప్రజలకు అందుబా టులో ఉంటూ ప్రజా సేవకు అంకితం కావాలని నాయకులు పేర్కొన్నారు. కేసీ కెనాల్ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజా సేవకు ప్రజాప్రతినిధులు, అధికారులు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని అన్నారు. గ్రామాలలో రోడ్ల మరమ్మత్తులకు త్వరలో నిధులు మంజూరు అవుతాయని అన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ మహేశ్వరరెడ్డి, ఎంఈవో రామసుబ్బయ్య, ఏవో నాగేశ్వరరెడ్డి, ఈవోఆర్డీ నాగేంద్రుడు, ఆర్ డబ్ల్యుఎస్ ఏఈ పవన్‌కుమార్, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# సైబర్ నేరగాలతో అప్రమత్తంగా ఉండాలి

**– జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**



విద్యార్థిని,విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** సైబర్ నేరాల బారిన పడకుండ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోకుండా ప్రజలకు అవగాహన కల్పించేందుకు బుధవారం నేను సైబర్ స్మార్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పట్టణాలు, గ్రామాలలోని ప్రధాన కూడళ్లలో, రద్దీ ప్రాంతాలలో ప్రజలు సైబర్ నేరాల బారిన పడకూడదని పోలీసులు అవగాహన కల్పిస్తున్నారన్నారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే టోల్ ఫ్రీ నెం.1930కికాల్ చేసి సమాచారం అందించి ఫిర్యాదు చేయాలన్నారు. 38పోలీస్ స్టేషన్‌ల పరిధిలలో ఇప్పటివరకు 2,460నేను సైబర్ స్మార్ట్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. 1,74,758మంది ప్రజలకు సైబర్ నేరాల బారిన పడకూడదని అవగాహన కల్పించారని ఎస్పీ తెలిపారు.

# పంటల సంరక్షణ కొరకే పొలం పిలుస్తోంది



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏఓ మధుమతి

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** రైతుల పొలాలకు క్షేత్ర సందర్శనతో పాటు పొలాల సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించేందుకు పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని మండల వ్యవసాయ అధికారి మధుమతి అన్నారు. మండల పరిధిలోని ఉయ్యాలవాడ, ఉప్పలపా డు గ్రామాలలోని పత్తి, మొక్కజొన్న పంటలను ఏఓ పరిశీలించారు. అనం తరం రైతులతో మాట్లాడుతూ పంట మార్పులు చేసినందుకు ఎప్పటికప్పుడు స్థానిక వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు తీసుకుని అధిక దిగుబడులు సాధించేందుకు అవకాశం ఉంటుందన్నారు. వ్యవసాయంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగించుకుని రైతులు రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి సేంద్రీయ ఎరువులపై దృష్టి సారించాలని తద్వారా వేసిన పంటల్లో పెట్టుబడులు తగ్గి అధిక దిగుబడి సాధించే అవకాశం ఉంటుందన్నారు. పత్తిలో రసం పీల్చే పురుగుల నివారణ, నియంత్రణ కోసం కాన్ఫిడర్ 1:10నిష్పత్తిలో కలిపి కాండంకు పెట్ట వలెనని ఇలా 40రోజులకు 60రోజులకు ఒకసారి చేస్తే రసం పీల్చే పురుగులను నివారించ వచ్చునని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# భూమిలో కార్బన్ శాతం పెరిగితే నేల సారవంతమౌతుంది



**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** రైతులు వరి పంట సాగుకు ముందు పచ్చి రొట్ట ఎరువులైన జీలుగ, పిల్లి పెసర, మినుము సాగు చేయాలని, దీని వల్ల భూమిలో కర్బన శాతం పెరిగి నేల సారవంతం అవుతుందని మండల వ్యవసాయాధికారి ప్రసాదరావు తెలిపారు. బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని పోలూరు, ఉడుమాల్పురం గ్రామాలలో మండల వ్యవసాయాధికారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాల మండలంలో మొక్కజొన్న సాగు విస్తీర్ణం పెరుగుతుందని, ప్రస్తుతం సాగు చేసిన మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు నివారణకు సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు. అందుకు గాను పొలంలో ఎకరాకు 6 లింగకర్షన బుట్టలు ఏర్పాటు చేసుకోవాలని రైతులకు తెలిపారు. కత్తెర పురుగు నివారణకు మొదటి దశలో లీటర్ నీటికి 5 మిల్లీలీటర్ల వేపనూనె పిచికారి చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమాలలో వ్యవసాయ విస్తరణ అధికారి ప్రవల్లిక, ఆత్మ బీటీయం ఉమామహేశ్వరి, గ్రామ వ్యవసాయ సహాయకులు తేజస్విని, సంజీవ, రైతులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- రాష్ట్ర ప్రగతి బాట
- వైసీపీ హయాంలో రాష్ట్రం అధోగతి పాలు
- టీడీపీ ఇంఛార్జీ మీనాక్షి నాయుడు



సంక్షేమ పథకాలను వివరిస్తున్న టీడీపీ ఇంఛార్జీ మీనాక్షి నాయుడు

**ఆదోని, మేజర్‌న్యూస్ :** సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, రాష్ట్ర ప్రగతి బాట పట్టిందని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇంచార్జీ మీనాక్షి నాయుడు పేర్కొన్నారు. బుధవారం దిబ్బనకల్లు గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికి ప్రభుత్వం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా టీడీపీ ఇంచార్జీ మీనాక్షీ నాయుడు పాల్గొన్నారు. ముందుగా వారికి టీడీపీ నాయకులు, టీడీపీ సర్పంచ్ లక్ష్మన్న, వలమన్న, వెంకటేశులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ఒక్కొక్కటి అమలు చేశారన్నారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాలను కూటమి ప్రభుత్వం చేపట్టి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు తీసుకోవాలన్నారు. 2019-24 మధ్య వైసీపీహయాంలో ప్రజా వ్యతిరేక విధానాలతో రాష్ట్రం అధోగతిపాలైందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి నియోజక సుమారు 55వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందని, తల్లికి వందనం, దీపం 2.0 ద్వారా ఏడాదికి 3 గ్యాస్‌సిలిండర్లు, పెన్షన్లు ఇలా ఎన్నో పథకాలను చేపట్టిందన్నారు. నెలరోజులపాటు నిర్వహించే సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికి ప్రభుత్వం కార్యక్రమంలో ప్రతి ఇంటికెళ్ళి ప్రజాభిప్రాయాలను కూడ తీసుకోవాలన్నారు. అనంతరం వారు తొలి అడుగు కార్యక్రమం కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు వ్యవసాయ మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ మదిరె సురం బాస్కర్‌రెడ్డి, టీడీపీ మాజీ ఇంచార్జీ గుడిసె కృష్ణమ్మ, ఏపి కురువ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప, సౌదీరవూఫ్, మాజీ కౌన్సిలర్ రామచంద్ర, ఫకృద్దీన్, శ్రీకాంత్‌రెడ్డి, బుద్ధారెడ్డి, మాజీ కౌన్సిలర్ మల్లికార్జున, సోమశేఖర్‌రెడ్డి, గోపాలరెడ్డి, జి.హోసళ్ళి, రఘునాథ్‌రెడ్డి, ఇస్వీ శ్రీనివాసులు, మల్లేశ్వరప్ప, నందమూరి బాలకృష్ణ అభిమానులు నాగరాజు, బి.టి శీను, మద్దికెర రామకృష్ణ, నారాయణపురం షాషావలి, ఎం.డి.హుసేన్, చుక్క గోవిందరాజులు, పకీరప్ప, మదిరె మాజీ సర్పంచ్ గోవిందు, తిక్కన్న, రమేష్, నాగరాజు, టీడీపీ సోషల్ మీడియా కార్యకర్త మదిరె శ్రీనివాస్, పరమేష్,మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# పులికొండ రంగస్వామి సన్నిధిలో టీడీపీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే



దేవాలయంలో పూజలు చేస్తున్న తిక్కారెడ్డి, కె.ఈ

**పత్తికొండ, మేజర్ న్యూస్ :** భక్తుల కోరికలను తీర్చే మహి మాన్వితుడు శ్రీ రంగనాథ స్వామి దేవాలయంలో టీడీపీ జిల్లా అధ్యక్షులు ప్యాలకుర్తి తిక్కారెడ్డి, ఎమ్మెల్యే కె.ఈ శ్యాంబాబులు పూజలు నిర్వహించారు. బుధవారం సుపరిపాలన తొలి అడుగు సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ముందుగా వారిని ఆలయ మర్యా దలతో స్వాగతం పలికారు. అనంతరం వేద పండితులు వారికి తీర్ధ ప్రసాదాలు అందజేసి పూలమాలలు, శాలువలతో సన్మానించారు. అనంతరం వారు మాట్లా డుతూ, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చే సుకుంటూ విజయ వంతంగా చేయాలన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేని అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు.

# సుపరిపాలనతో తొలగి అడుగు వేసిన ఘనత కూటమిదే

- ఇంటింటికి తిరిగి సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే బుడ్డా
- సంక్షేమాభివృద్దే కూటమి ప్రభుత్వ ధ్యేయం
- సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బుడ్డా



ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి సంక్షేమ పథకాన్ని అమలు చేస్తు సుపరిపాలనతో ముందుకు సాగుతున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందని శ్రీశైలం నియోజకవర్గం శాసన సభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరిపాలనలో తొలగి అడుగుకార్యక్రమాన్ని మండలంలోని ఇందిరేశ్వరం గ్రామంలో నిర్వహించగా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పాల్గొనానరు. ఎమ్మెల్యేకు బుడ్డాకు నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, అభిమానులు పుష్పగుచ్చాలు, పూలమాలలతో ఘనస్వాగతం పలికారు. మహిళలు బుడ్డాకు హారతులతో అప్యాయంగా ఆహ్వానించారు. ఇందిరేశ్వరం గ్రామం చేరుకున్న ఎమ్మెల్యే బుడ్డాకు అడుగడుగున జననీరాజనాలు పలికారు. గ్రామంలో ఎమ్మెల్యే బుడ్డా ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాలను వివరించడంతో పాటు, పథకాల ద్వారా అందిన లబ్ది గురించి , సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుడ్డా మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారమే ప్రతి పథకాన్ని అమలు చేస్తున్నామని, అభివృద్ధి, సంక్షేమ రెండు కళ్లుగా చేసుకొని చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తున్నారని అన్నారు. వైసిపి పాలనలో రాష్ట్ర పరిస్థితి అస్తవ్యస్థంగా మారిందని, రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతోకృషి చేస్తున్నారని అన్నారు. అధికారం చేపట్టిన ఏడాదిలోనే సుపరిపాలనలో తొలి అడుగు వేసి ప్రజల మన్ననలు పొందామని అన్నారు. ఇప్పటికే శ్రీశైలం నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టామని, నియోజకవర్గ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలనే ధ్యేయమని అన్నారు. ఏ సమస్యలు ఉన్నా తనకు తెలియజేయాలని, స్థానికుడిగా అందరి సాధకబాధకాలు తెలుసునని, అన్నివేళల అందుబాటులో ఉంటూ ప్రజలకు అండగా ఉంటానని అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి పెద్ద ఎత్తున స్పందన రావడం హర్షనీయమని ఇది మేము ప్రజలకు అందించిన సంక్షేమాభివృద్ధికి నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# హామీలు నేరవేర్చిన ఘనత కూటమిదే

- చట్నేహళ్ళిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం - టీడీపీ ఇంఛార్జీ



కరపత్రాలను పంపిణీ చే స్తున్న టీడీపీ ఇంచార్జీ

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** ఏడాది పాలనలో 80శాతం హామీలను నేరవేర్చిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని మంత్రాలయం టీడీపీ ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మంత్రాలయం మండల పరిధిలోని చట్నేహళ్ళిలో సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం చేపట్టారు. ముందుగా టీడీపీ ఇంచార్జికి టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు మేళతాళాలతో డప్ వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఎన్టీఆర్ భరోసా పెన్షన్, దీపం పథకం కింద మూడు గ్యాస్‌సిలిండర్లు, తల్లికి వందనం పథకం కింద ప్రతి విద్యార్థికి 15వేలు చెల్లించడం జరిగిందన్నారు. యువత డిఎస్సీ నోటిఫికేషన్, అన్న క్యాంటిన్లు పునద్దరణ ఇలాంటి ఎన్నో హామీలను నేరవేర్చిన ఘనత టీడీపీకే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకలు గోపాల్‌రెడ్డి, వరదరాజు, చావిడి వెంకటేష్, చట్నేహళ్ళి నాగేష్, మల్లేష్, మాలపల్లి చంద్ర, లక్ష్మన్న, చిదానంద, నరసింహులు, డీలర్లు గోపాల్, వీరేష్, రచ్చుమర్రి పొలి వీరేష్, శివ, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో సుపరిపాలన అందించడమే సీఎం లక్ష్యం

- టీడీపీ జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి, ఎమ్మెల్యే కెఈ.



ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే కె.ఈ శ్యామ్‌కుమార్

**పత్తికొండ, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో సుపరి పాలన అందించడమే సీఎం చంద్రబాబు లక్ష్యమని టీడీపీ జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి, ఎమ్మెల్యే కె. ఈ శ్యామ్‌కుమార్‌లు పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రంలో సుపరిపాలన తొలి అడుగు ఇంటింటి కార్యక్రమం బుధవారం పత్తికొండ మండల పరిధిలోని పులికొండ గ్రామంలో శాసన సభ్యులు కె.ఈ శ్యామ్ కుమార్, జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి ప్రారంభించారు. ముందుగా ఆ గ్రామంలో వెలసిన శ్రీ రంగనాథ స్వామి వారిని దర్శించుకునాక్నరు. అనంత రం గ్రామంలో ఇంటింటికెళ్ళి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అందించిన తల్లికి వందనం, దీపం పథకం, యువతకు ఉపాధ్యాయ పోస్టులు, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. రాబోయే రోజుల్లో చేపట్టబోయే అభివృద్ధి పథకాల గురించి ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పథకాలను అందించిన ఘనత సీఎంకే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సాంబశివారెడ్డి, తిమ్మయ్య చౌదరి, పులికొండ చంద్ర, కడవల సుధాకర్, సందోలి రంగప్ప, ఎంపిటీసీ చక్రాల రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఏడాది పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలు - ఎమ్మెల్యే

- సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ప్రారంభించిన ఎమ్మెల్యే



కరపత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే జయసూర్య

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలంలోనే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఎన్నో నెరవేర్చినట్లు ఎమ్మెల్యే గిత్త జయసూర్య తెలిపారు. బుధవారం మండలంలోని గువ్వలగుంట్ల గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ముందుగా శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం గువ్వలగుంట్ల, వీరాపురం గ్రామాల్లో ఇంటింటికి తిరిగి తెలుగుదేశం ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను తెలుపుతూ కరపత్రాలను అందించారు. వారికి గ్రామాలలో అడుగడుగునా ప్రజలు నీరాజనం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ ఐదేళ్ళ వైసీపీ పాలనలో ఎక్కడా అభివృద్ధి జరగలేదని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. పార్టీ ఆదేశాల మేరకు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందని అన్నారు. ప్రతి ఇంటికి తల్లికి వందనం, ఉచిత గ్యాస్ పథకం వంటి ఎన్నో సంక్షేమ పథకాలు వర్తించినట్లు వారు తెలిపారు. ప్రభుత్వం త్వరలోనే అన్నదాతలకు అన్నదాత సుఖీభవ ఆర్థిక నిధులను విడుదల చేస్తుందని అన్నారు. నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో సీసీ రోడ్లకు ప్రత్యేక నిధులు మంజూరు చేయించి సీసీ రోడ్లు వేయించినట్లు తెలిపారు. ఎన్నడూ లేని విధంగా పింఛన్‌దారులకు పింఛన్లు పెంచిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని అన్నారు. ఆగస్టు నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ప్రవేశపెట్టుతున్నట్లు తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఈనెల 30 వరకు ప్రతి గ్రామంలో ఉంటుందని అన్నారు. ఈకార్యక్రమంలో బూత్ స్థాయి నుంచి ప్రతి ఒక్కరు పాల్గొని ప్రభుత్వం అందజేసిన పథకాలను ప్రజలకు తెలియజేయాలని అన్నారు. ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కొలను భారతి ఆలయ అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక నిధులు మంజూరు చేసిందని అన్నారు. రాబోవు రోజుల్లో మరింత అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. అనంతరం మండలంలో పలువురికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాండ్రా సురేంద్రనాథ్‌రెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ వీరం ప్రసాదరెడ్డి, రాష్ట్ర యాదవ సంఘం డైరెక్టర్ వెంకటేశ్వర్లు, మండల కన్వీనర్ నారపురెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జి లింగస్వామి గౌడ్, సర్పంచ్‌లు మసెమ్మ, సరస్వతి, చంద్రశేఖర్ యాదవ్, విజయ్‌కుమార్, నాయకులు సహదేవుడు, జానకిరాముడు, శివారెడ్డి, లింగన్న, నారాయణ, డాక్టర్ రాము, రహీం ఖాన్, తహసీల్దార్ ఉమారాణి, ఎంపీడీవో మేరీ, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# బహిరంగ చర్చకు సిద్ధం : ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

◆ వైకాపానాయకులు ఆరోపణలు చేసే ముందు సాక్ష్యాధారాలు చూపించి మాట్లాడాలి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** మాజీ ఎమ్మెల్యే గంగుల నాని మూడు రోజుల కిందట నంద్యాలలో జరిగిన కార్యక్రమంలో తమపై ఆరోపణలు చేశారని ఆరోపణలు చేసే ముందు సాక్షాధారాలు చూపించి మాట్లాడాలని, బహిరంగ చర్చకు తాను సిద్ధమని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ అన్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన దిగువ అహోబిలంలో బుధవారం ఎమ్మెల్యే లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్నారు. ఎమ్మెల్యే అహోబిలం చేరుకోగానే ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ప్రహ్లాద వరదస్వామిని, అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రధాన అర్చకులు వేణుగోపాలన్ ఎమ్మెల్యేకు తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత మూడు రోజుల ముందు మాజీ ఎమ్మెల్యే ఆళ్లగడ్డలో ఏ పని చేయాలన్నా అక్క బావకు టాక్స్ కట్టాలంటూ మాట్లాడిన మాటలపై ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఘాటుగా సమాధానం ఇచ్చారు. తమ్ముడు నాని నేను నీకు ఒకటే చెబుతున్నా ఏదైనా ఉంటే సాక్షాదారాలు చూపించి మాట్లాడమని బహిరంగ చర్చకు నేను సిద్ధమని ఎమ్మెల్యే తెలిపారు. మేమేదో అహోబిలంలో అరాచకాలు చేస్తున్నాము అని మాట్లాడుతున్నావు. మొన్న జరిగింది జుట్టు సవాల్ కాదు, గేట్ సవాల్ అన్నారు. నేను ఒకటే చెబుతున్నా ఇలాంటి నీచ రాజకీయాలు ఎక్కడైనా చేసుకొండి కానీ ..ఆళ్లగడ్డ లో చెల్లవు అన్నారు. అవసరమైతే రాజకీయాలు చేయడం మానేస్తానేమో కానీ మీతో మాత్రం రాయబారం పెట్టుకొనన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ హుస్సేన్ భాష, టిడిపి మండల కన్వీనర్ శీలం హరి కుమార్ రెడ్డి, ఉమ్మడి కర్నూలు జిల్లా మాజీ ఉపాధ్యాక్షుడు గూడూరు సంజీవ రాయుడు,అంజి, వంశీ, ప్రహ్లాద తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కాంట్రాక్టర్ల నిరవధిక సమ్మె



మాట్లాడుతున్న సంఘం గౌరవ అధ్యక్షులు వేణుగోపాల్

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** క్వాలిటీ క్వాలిటీ కంట్రోల్‌ను లోకల్ వాళ్లతో ఏర్పాటు చేయాలని తమకు రావాల్సిన బిల్లులను వెంటనే మంజూరు చేయాలని మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కాంట్రాక్టర్లు నిరవధిక సమ్మెకు దిగారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందు బుధవారం కాంట్రాక్టర్లు, సంఘం నాయకులు వేణుగోపాల్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. సంఘం అధ్యక్షులు రంగయ్య, వేణుగోపాల్‌లు మాట్లాడుతూ క్వాలిటీ కంట్రోల్‌ను కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత హైదరాబాద్‌కు చెందిన బ్యూరో ఆఫ్ ఎరిటోస్ సంస్థకు అప్పజెప్పడం వల్ల తమకు రావాల్సిన బిల్లులు ఆలస్యమయ్యే ప్రమాదం ఉందని, ఇప్పటికే గత మూడు సంవత్సరాలుగా తాము చేసిన కాంట్రాక్టు పనులకు బిల్లులు రాక అప్పులు చేసి వడ్డీలు కట్టలేక అల్లాడుతుంటే కార్పొ రేషన్ అధికారులు, ప్రభుత్వం కలిసి క్వాలిటీ కంట్రోల్‌ను హైదరాబాద్ సంస్థకు అప్పజెప్ప డంతో తమకు తీవ్ర అన్యాయం జరుగుతుం దన్నారు. ఎలాంటి టెండర్లు లేని వారికి క్వా లిటీ కంట్రోల్ ఎలా అప్పగిస్తారని తెలిపారు. క్వాలిటీ కంట్రోల్‌ను ఎప్పటిలాగానే స్థానికుల కు కేటాయించాలని వారు కోరారు. గత ప్రభుత్వంలో ఉన్న పెండింగ్ బిల్లులే ఇప్పటి వరకు రాలేదని, కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాది అయినా కాంట్రాక్టర్లు చేసిన పనులను యుసిఎంఎస్‌లో అప్‌లోడ్ చేసినా ఎలాంటి ఫలితం లేకుండా పోయిందని తక్షణమే క్వాలి టీ కంట్రోల్ హైదరాబాద్ సంస్థను తీసివేస్తేనే తమకు న్యాయం జరుగుతుందని అంత వర కు మేము నిరవధిక సమ్మెలోకొనసాగు తామ ని అన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారు లు చొరవ తీసుకుని తమకు న్యాయం చేయా లని కోరారు. 15 మంది కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# బీసీల అభ్యున్నతికి కృషి చేయండి

**– జాతీయ బీసి సంక్షేమ సంఘం నాయకులు**



కేంద్రమంత్రి రావ్‌ఇంద్రజిత్‌సింగ్‌ను కలిసిన జాతీయ బీసి సంక్షేమ సంఘం నాయకులు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌:** ఆర్థికంగా, రాజకీయంగా అన్ని రంగాలలో వెనుబడిన బీసిల అభ్యున్నతికి కృషి చేయాలని జాతీయ బీసి సంక్షేమ సంఘం అధ్యక్షులు లాకా వెంగళరావు యాదవ్, రాష్ట్ర యువజన అధ్యక్షులు చల్లా అనుదీప్‌కుమార్, మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి ప్యాపిలి మండల అధ్యక్షులు సయ్యద్ అక్బర్‌వలిలు కోరారు. బుధవారం ఢిల్లాలో ప్రణాళిక, గణాంకాల, కార్యక్రమాల అమలుశాఖ కేంద్రమంత్రి రావ్ ఇంద్రజిత్‌సింగ్‌ను ఆయన కార్యాలయం నందు జాతీయ బీసి సంక్షేమ సంఘం అధ్యక్షులు లాకా వెంగళరావుయాదవ్, రాష్ట్ర యువజన అధ్యక్షులు చల్లా అనుదీప్‌కుమార్, మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి ప్యాపిలి మండల అధ్యక్షులు సయ్యద్ అక్బర్‌వలిలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 17వ తేది విజయవాడలో జరగబోయే జాతీయ బీసి సంక్షేమ సంఘం జాతీయ మహాసభకు రావాలంటూ కేంద్రమంత్రి రావ్ ఇంద్రజిత్‌సింగ్‌ను ఆహ్వానించారు.

# మొహర్రం వేడుకలకు సిద్ధం చేస్తున్న ముజావర్లు



**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది మండలంలోని గాజులపల్లె గ్రామంలో పీర్ల పండుగ పర్వదినానికి పీర్లను ముజావర్లు సిద్ధం చేస్తున్నారు. ఈనెల 4 నుంచి 7వ తేదీ వరకు జరిగే పీర్ల ఉత్సవాలను అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ముజావర్లు పేర్కొన్నారు. 4వ తేదీన చిన్న సరిగెత్తు, 5వ తేదీన మధ్య సరిగెత్తు, 6వ తేదీన పెద్ద సరిగెత్తు, 7వ తేదీన పీర్లు ఏటికి వెళ్లే కార్యక్రమాలు నిర్వహిస్తామని ముజావర్లు పేర్కొన్నారు. ఈ పీర్ల పండుగ సందర్భంగా అగ్ని గుండాలు కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.

# మణిశేఖర్‌రెడ్డి స్థానం భర్తీ సులువైంది కాదు

**– ఉమ్మడి కర్నూలు జిల్లా అధ్యక్షుడు వెంగళరెడ్డి**



మణిశేఖర్‌రెడ్డి దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్:** నంద్యాల యూనిట్ ఏపీ ఎన్‌జీవోస్ అసోసియేషన్ అధ్యక్షుడు మణిశేఖర్‌రెడ్డి స్థానాన్ని భర్తీ చేయడం అంత సులువైంది కాదని ఉమ్మడి కర్నూలు జిల్లా అధ్యక్షుడు వెంగళరెడ్డి అన్నారు. ఉద్యోగస్తుల సమస్యల పరిష్కారంలో మణిశేఖర్‌రెడ్డి ముందుంటారని అన్నారు. నంద్యాల పట్టణంలోని ఒక ఫంక్షన్ హాల్‌లో పదవీ విరమణ చేసిన మణిశేఖర్‌రెడ్డి సన్మాన కార్యక్రమానికి వెంగళరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వెంగళరెడ్డి అధ్యక్షతన జరిగిన సన్మాన సభకు ఉమ్మడి కర్నూలు జిల్లాలోని అన్ని తాలుకాల అధ్యక్ష, కార్యదర్శులతో పాటు నంద్యాల తాలుకా ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లతో పాటు మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. వెంగళరెడ్డి మాట్లాడుతూ మణిశేఖర్‌రెడ్డి ఎన్నో ఏళ్లుగా అసోసియేషన్‌కు సేవలు చేశారని అన్నారు. ఆయన నాయకత్వంలో యూనియన్ బలోపేతానికి కృషి చేశారని అన్నారు. మణిశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగుల సహకారం మరువలేనిదని అన్నారు. అసోసియేషన్ అభివృద్ధికి సాయశక్తుల పని చేశానని అన్నారు. అనంతరం మణిశేఖర్‌రెడ్డి దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హుసేన్‌రెడ్డి, నర్సారెడ్డి, విజయ్‌రెడ్డి, నర్సయ్య, చక్రవర్తి, తదితరులు పాల్గొన్నారు.

# కలిసికట్టుగా పనిచేయండి

◆ ఎమ్మెల్యేకు అభినందనలు



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న జిల్లా విభాగ సభ్యులు

**కోసిగి మేజర్ న్యూస్:** పార్టీ అభివృద్ధికొరకు ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పనిచేయాలని ఎమ్మెల్యే బాలనాగరెడ్డి అన్నారు. బుధవారం కోసిగి మండలంలోని వైకాపా జిల్లా అనుబంధ విభాగం సభ్యులుగా ఎన్నికైన సభ్యులు ఎమ్మెల్యే బాలనాగరె డ్డికి, మురళీరెడ్డికి బుధవారం అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైకాప అధినేత జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే బాలనాగరెడ్డి, సీతారామిరెడ్డి, ప్రదీప్‌రెడ్డి, ధరణీధర్‌రెడ్డి, మురళీరెడ్డి ఆదేశాల మేరకు పార్టీ అభివృద్ధికి కృషిచేస్తామని సభ్యులు తెలిపారు. మాపై నమ్మకముంచి పదవులుకు ఎంపిక చేసిన వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. అలాగే రాబోయే ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే బాలనాగరెడ్డి గెలుపుకు కృషిచేస్తామన్నారు. త్వరలో జరుగబోయే పంచాయితీ ఎన్నికల్లో కూడా ధీటుగా ఎదుర్కొంటామని వారు హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పిటిసి దళవాయి మంగమ్మ, బెట్టన్నగౌడు, నరసింహులుగౌడు, బసిరెడ్డి, కాంట్రాక్టర్ నాగరాజు, కొరివి నాగరాజు, అంజి, జె.కె.ఈరన్న, వీరారెడ్డి, ఉప్పరి కృష్ణ పాల్గొన్నారు.

# డోన్ ఇన్నర్‌వీల్ క్లబ్ అధ్యక్షురాలిగా బి.శకుంతలారెడ్డి




ఇన్నర్‌వీల్ క్లబ్ సమావేశంలో పాల్గొన్న సభ్యురాలు

**డోన్, మేజర్‌న్యూస్ :** డోన్ ఇన్నర్‌వీల్ క్లబ్ అధ్యక్షురాలిగా బి.శకుంతల రెడ్డిని ఎన్నుకున్నట్లు ఇన్నర్‌వీల్ క్లబ్ సభ్యురాలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం పట్టణంలోని నెహ్రూనగర్‌లోని ఇన్నర్‌వీల్‌క్లబ్ భవనందు 2025–2026 ఇన్నర్‌వీల్ క్లబ్ అధ్యక్షురాలిగా ఎన్నికకాబడిన బి.శకుంతలరెడ్డి ప్రమాణ స్వీకారోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం నూతన సెక్రటరీగా విజయలక్ష్మి, ఐఎస్‌ఓగా లీలారాధ, ట్రెజరర్‌గా పి.పద్మలను ఎన్నుకున్నారు. అదేవిధంగా నలుగురు ఇన్నర్‌వీల్‌క్లబ్ సభ్యురాలుగా సభ్యత్వం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు ఇన్నర్‌వీల్ క్లబ్ సభ్యురాలు వరలక్ష్మి, బిటి.వనజ, ఫిజియోథెరపిస్ట్ రాజశేఖర్‌రెడ్డి, ఇన్నర్‌వీల్‌క్లబ్ సభ్యురాలు, రోటరీక్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# ముగిసిన డీఎస్సీ పరీక్షలు

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన డిఎస్‌సి పరీక్షలు (టీచర్ రిక్రూమెంట్ టెస్ట్) బుధవారం ముగిశాయి. రాష్ట్ర వ్యాప్తంగా 16,347ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి జూన్ 6నుంచి జూలై 2వరకు పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల నిర్వహణకు కర్నూలు జిల్లాలో 8సెంటర్లను, ఆదోని, ఎమ్మిగనూరులో ఒక్కొక్కటి చొప్పున, హైదరాబాద్‌లో మరో 10సెంటర్లను కలిపి మొత్తం 18పరీక్ష కేంద్రాల్లో ఎటువంటి ఆటంకాలు, సమస్యలు లేకుండా నిర్వహించినట్లు డిఈఓ శామ్యూల్ పాల్ తెలిపారు. ఈ పరీక్షలకు మొత్తంగా 56,115మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా 51,510మంది అభ్యర్థులు పరీక్షలు రాశారు. 4,605మంది అభ్యర్థులు గైర్హాజరైనట్లు పేర్కొన్నారు.

# మూసుకుపోయిన శ్వాసనాళానికి స్టంట్‌తో అరుదైన చికిత్స

**:– రాయలసీమలో తొలిసారిగా కర్నూలు కిమ్స్‌లో ఏర్పాటు**

**:– 75ఏళ్ల వృద్ధురాలికి మళ్లీ ఊపిరిపోసిన వైద్యులు**




శస్త్ర చికిత్స చేయించుకున్న వృద్ధురాలితో కిమ్స్ వైద్యులు

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** అన్నవాహిక క్యాన్సర్‌తో బాధపడుతూ శ్వాసనాళం 75శాతంకుపైగా మూసుకుపోయిన వృద్ధురాలికి కర్నూలు కిమ్స్ ఆసుపత్రి వైద్యులు అత్యంత అరుదైన చికిత్స చేసి ఆమెకు మళ్లీ ఊపిరి పోశారు. ఆమె సమస్యను, అందించిన చికిత్స వివరాలను ఆసుపత్రికి చెందిన కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ పల్మనాలజిస్ట్ డాక్టర్ యశోవర్ధన్ మంగిశెట్టి, కన్సల్టెంట్ పల్మనాలజిస్ట్ డా.పి.వి చలమయ్యలు విలేకర్లకు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్నూలు ప్రాంతానికి చెందిన 75ఏళ్ల వృద్ధురాలు అప్పటికే అన్నవాహిక క్యాన్సర్‌తో బాధపడుతున్నారు. దానికితోడు ఆమెకు శ్వాసనాళం కూడా 75శాతంకు పైగా క్యాన్సర్ కారణంగా మూసుకుపోయింది. దాదాపు అత్యవసర పరిస్థితికి చేరుకున్న ఆమె కర్నూలు కిమ్స్ ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చారు. శస్త్రచికిత్స అవసరం లేకుండానే కేవలం స్టెంటింగ్ ద్వారానే ఆమె సమస్యను చాలా వరకు నయం చేశామన్నారు. రాయలసీమలో ఇదే మొట్టమొదటిసారి సెమ్స్ స్టెంట్ అమరిక ప్రక్రియ కావడం విశేషమన్నారు. ఇంటర్వెన్షనల్ పల్మనాలజీకి సంబంధించి ఉన్న వాటిలో అత్యంత సంక్లిష్టమైన కేసుల్లో ఇదొకటన్నారు. శ్వాసనాళానికి ఉన్న తీవ్రమైన అడ్డంకిని శస్త్ర చికిత్స అవసరం లేకుండానే తొలగించి ఆ వృద్ధురాలికి ఇబ్బంది లేకుండా చేయగలిగామన్నారు. ఇలాంటి అధునాతన చికిత్సలు ఇప్పటివరకు హైదరాబాద్ లేదా బెంగళూరు వంటి మెట్రో నగరాల్లో మాత్రమే అందుబాటులో ఉండేవని ఇప్పుడు రాయలసీమ ప్రాంత వాసుల కోసం కర్నూలు కిమ్స్ ఆసుపత్రిలో కూడా అందుబాటులోకి వచ్చాయని ఇంటర్వెన్షనల్ పల్మనాలజిస్ట్ డాక్టర్ యశోవర్ధన్ మంగిశెట్టి, కన్సల్టెంట్ పల్మనాలజిస్ట్ డా.పి.వి చలమయ్యలు తెలిపారు.

సూర్య www.suryaa.com
గురువారం 03 జూలై 2025

# ప్రారంభమైన మొహర్రం వేడుకలు


తుగ్గలి లో పీర్ల స్వాములు

**తుగ్గలి ,మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైనతుగ్గలిలో మొహర్రం వేడుకలు ప్రారంభమయ్యా యి. జూలై 4వ తేదీన చిన్న సరగెత్తి, 5న ఒంటిపీరా సరగెత్తి, 6న పెద్ద సరిగెత్తి ,7న మొహరం వేడుకలు నిర్వహించడం జరుగుతుంది. ఇప్పటికే పీర్ల చవిడిలో స్వాములను ప్రతిష్టించారు. మొహరం వేడుకలను నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాటులో ఉన్నారు. ఒంటిపీరసరిగత్తి, పెద్ద సరిగత్తి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుంది.

# సుపరిపాలనలో తొలి అడుగు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** సీఎం నారా చంద్రబాబు నాయుడు, విద్య ఐటీ శాఖ మంత్రి లోకేష్ ఆదేశాల మేరకు మంత్రి ఎన్ఎండి ఫరూక్ 24వ వార్డు టీడీపీ ఇన్‌చార్జి సాయిరాం రాయల్, జ్యోతి రాయల్ సాయిబాబాన గర్‌లో ఏర్పాటు చేసిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇందులో భాగంగా ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి వివరించారు. ప్రతి ఇంటిలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకుని టీడీపీ యాప్‌లో స్వయంగా సమస్యలను నమోదు చేశారు. తొలి అడుగులో భాగంగా వచ్చిన ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈసందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ పేదరికానికి కూడా ముగింపు ఇచ్చేలా మద్దతు ధరలు, పంటీబీమా, ఉచిత బోరువెల్, పెన్షన్లు, ఆరోగ్యశ్రీ తదితర మెరుగైన సేవలు విద్యార్థులకు తల్లికి వందనం, స్కూళ్ళ ఆధునీకరణ, మహిళలకు డ్వాక్రా బలోపేతం, ఉచిత రేషన్, మహిళా భద్రత, యువతకు స్కిల్ డెవలెప్‌మెంట్, ఉద్యోగ అవకాశాలు, తాగునీటి పథకాలు, గ్రామీణ రహదారుల అభివృద్ధి, స్మార్ట్ గ్రామాల దిశగా కూటమి ప్రభుత్వం ముందడుగు వేస్తోందన్నారు. రానున్న ఐదేళ్లల్లో రాష్ట్రాన్ని మరింతగా అభివృద్ధి చేసేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రానున్న నాలుగేళ్ళల్లో ప్రణాళిగా బద్ధంగా భారీగా నిధులు తెచ్చే విధంగా పని చేస్తున్నామన్నారు. ఇది మొదటి అడుగు మాత్రమేనని అన్నారు. ఈకార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జి శివశంకర్, మార్కెట్ యార్డు చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, అజ్మీర్‌స్వామి నాయక్, మంజుల సుబ్బరాయుడు, శ్రీదేవి, నాగార్జున, తోట చిన్న సుబ్బయ్య, మధు, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల నుండి క్లెయిమ్స్ స్వీకరణ



**పాములపాడు మేజర్ న్యూస్ :** జాతీయ రహదారి 340 సిసి నిర్మాణంలో భాగంగా అదనపు భూసేకరణ నిమిత్తం రైతుల నుండి ఆత్మకూరు ఆర్డీవో నాగజ్యోతి క్లెయిమ్స్ స్వీకరించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల పరిధిలోని జూటూరు గ్రామం వద్ద జరుగుతున్న జాతీయ నిర్మాణం పనులకు 3.805 ఎకరాల భూసేకరణ కావాల్సి ఉందన్నారు ఇందుకు గాను ఈ భూములకు సంబంధించిన 38 మంది రైతులకు అవార్డు కాపీలు అందించామన్నారు వీరంతా తమ భూములకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు ఆధార్ తదితర సంబంధిత 11 పత్రాలను అందించాలన్నారు రైతులు సంబంధించిన క్లెయిమ్ పత్రాలు ఆర్డీవోకు అందించినట్లు తెలిపారు. జూపాడు బంగ్లాలో 1.07 ఎకరాలు భూసేకరణ చేసినట్లు ఆమె తెలిపారు ఈ తహసిల్దార్ సుభద్రమ్మ సర్వేర్ భాస్కర్, ఆర్ఐ ఖాజాబీ, వీఆర్వోలు రైతులు పాల్గొన్నారు.

# పిస్తా హౌస్ యాజమాన్యంపై రౌడీల దాడి

**:– ముగ్గురిపై కేసు నమోదు**

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** నగర శివారులో ఉన్న పిస్తా హౌస్ వద్ద యజమాని ప్రియతమ్ సాయిపై మంగళవారం రాత్రి దాడి చేసిన రౌడీలపై కేసు నమోదు చేసినట్లు నాల్గవ పట్టణ ఎస్ఐ చంద్రశేఖర్ రెడ్డి బుధవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు షరీన్ నగర్‌కు చెందిన ఫిరోజ్, జాకీర్, హారున్ రశీద్‌లు ముగ్గురు మంగళవారం రాత్రి పిస్తాహౌస్ వద్దకు వెళ్లి అక్కడున్న టీ హటల్ సిబ్బందిపై దాడి చేయడమే కాకుండ అదుపు చేసేందుకు వచ్చిన పిస్తాహౌస్ యజమాని కుమారుడు ప్రియతమ్ సాయిపై టీహోటల్‌లోఉన్న కంప్యూటర్ మానిటర్‌తో దాడి చేసి గాయపరిచారని ఈ దాడిలో ప్రియతమ్ సాయికి రక్తగాయాలయ్యాయి. దీంతో హోటల్‌లో పనిచేస్తున్న సిబ్బంది తమ యజమానిపై దాడి చేస్తున్నారని గుర్తించి వారు వచ్చేలోపు రౌడీలు పరారయ్యారు. ఈ విషయమై ప్రియతమ్ సాయి 4వ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో ఆయన ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముగ్గురు రౌడీలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

# స్కూల్ బస్సులు ఫిట్‌నెస్ లేకపోతే సీజ్ చేస్తా

**డోన్ మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ టి.క్రాంతికుమార్**

**డోన్, మేజర్‌న్యూస్:** విద్యార్థులను స్కూళ్ళకు తరలించే బస్సులు ఫిట్‌నెస్ లేకపోతే వాటిని సీజ్ చేస్తానని డోన్ మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ టి.క్రాంతికుమార్ డోన్ ప్రైవేట్ స్కూళ్ళ యజమాన్యాలను హెచ్చరించారు. ఈ సందర్భంగా బుధవారం స్కూల్ బస్సులపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, సరైన ధృవపత్రాలు, అగ్నిప్రమాదం జరిగితే మంటలను అదుపు చేయడానికి ఫైర్ ఎస్టింగిషర్ పరికరాలు లేనందున ఒక ప్రైవేట్ స్కూల్ బస్సుపై ఎంవిఐ టి.క్రాంతికుమార్ కేసు నమోదు చేసి, జరిమాన విధించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డోన్, బేతంచెర్ల, ప్యాపిలి మండలాల్లో తిరిగే స్కూల్ బస్సులకు ఫిట్‌నెస్, అన్ని ధృవపత్రాలు ఉండాలని, బస్సు డ్రైవర్లకు కనీసం 60 సంవత్సరాల వయస్సు లోపు వారై ఉండాలన్నారు. కావున స్కూల్ బస్సులను ఎప్పటికప్పుడు చెక్ చేస్తూ, అవి ఫిట్‌నెస్‌గా ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.

# బాబుపాలన.. సూపరిపాలన –టీడీపీ మండల కన్వీనర్


టీడీపి సూపరిపాలన పై ప్రజలకు వివరిస్తున్న మండల టీడీపీ నాయకులు.

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సి.బెళగల్ మండలంలో బుధవారం సూపరిపాలనలో ముందడుగు కార్యక్రమం నిర్వహించారు.మండల కేంద్రంలో వద్దేగేరి నుండి ఈ కార్యక్రమాన్ని ప్రారభించి ప్రజలకు కూటమి ప్రభుత్వం సంవత్సర కాలంలో అందించిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి, ఇదే నెలలో అమలు చేయబోయే సంక్షేమ పథకాలపై వివరించారు.ఈ కార్యక్రమంలో చిన్న తిమ్మప్ప,ఎంపీటీసీ ఈరన్న గౌడ్,తెలుగు యువత హరి, ధనుంజాయ్,స్కూల్ చైర్మెన్ గోవిందు,రాజు,హనుమంతు గౌడ్, రామకృష్ణ,స్వామి, ఉపేంద్ర,వలి,చిన్నకేశవులు, క్లస్టర్ యూనిట్ బూత్ కన్వీనర్లు తెలుగుదేశం పార్టీ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చేసిన అభివృద్ధిని వివరించిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ


సుపరిపాలన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చి సంవత్సరం అయిన సందర్భంగా చేసిన అభివృద్ధి గురించి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ప్రజలకు వివరించారు.మండలంలోని అహోబిలంలో బుధవారం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సుపరిపాలన ముందడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటి తిరిగి కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి గురించి వివరించారు. ఎన్నికల హామీలను తూచా తప్పకుండా కూటమి ప్రభుత్వం అమలు చేయడం జరిగిం దన్నారు. టీచర్ పోస్టుల భర్తీ, తల్లికి వందనం, ఉచిత గ్యాస్, పథకాలను అమలు చేయడం జరిగిందన్నారు.ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉందని ఆమె అన్నారు. వైసిపి నాయకులు మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని బస్టు పట్టించారని కేసుల నుంచి తప్పించుకోవడం కోసం ఢిల్లీకి వెళ్లారని ఆమె విమర్శించారు. అన్నపూర్ణగా ఉన్న రాష్ట్రాన్ని అడుక్కుతినే రాష్ట్రంగా చేసిన ఘనత వైసీపీకి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నూర్జహాన్, సచివాలయ అధికారులు, తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులలో నాణ్యత తగ్గితే చర్యలు తీసుకుంటాం

**- ఓహెచ్‌ఆర్ ట్యాంక్‌ను పరిశీలించిన క్వాలిటీ కంట్రోల్ ఏఈ మహేశ్వరి**



**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులలో నాణ్యతా ప్రమాణాలు తగ్గితే అందుకు కారణం అయిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని క్వాలిటీ కంట్రోల్ ఏఈ మహేశ్వరి, ఆర్డబ్ల్యుఎస్ డీఈ విద్యాసాగర్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని గాజులదిన్నె ప్రాజెక్ట్ సమీపంలో ఎంవీఎస్ స్కీం రూ.19.50 కోట్లతో నిర్మింస్తున్న ట్యాంక్లను, ప్రాజెక్టులలో నిర్మిస్తున్న ఇన్టెక్ వెల్‌ను పరిశీలించారు. నాణ్యతా ప్రమాణాలు ఉన్నాయా లేదా అని చెక్ చేశారు. నిబంధనల ప్రకారం కొలతను పట్టి చూశారు. అలాగే మండలకేంద్రమైన గోనెగండ్లలో జలజీవన్ మిషన్ కింద రూ.2.50 కోట్లు తో నిర్మిస్తున్న ఓహెస్ఆర్ ట్యాంక్లను వారు పరిశీలించారు. పనుల ను వేగవంతం చేయాలని త్వరగా పూర్తి చేసి గ్రామానికి నీటిని అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యుఎస్ ఏఈ శ్రీనివాసరెడ్డి, అడ్వకేట్ చంద్రశేఖర్, కాంట్రాక్టర్ రమణారెడ్డి, బాబునాయుడు సిబ్బంది. పాల్గొన్నారు.

# బదిలీ అయిన ఉపాధ్యాయులకు సన్మానం


బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను సత్కరిస్తున్న దృశ్యం

**బనగానపల్లెమేజర్,న్యూస్:** బనగానపల్లె పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు బదిలీ అయిన ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమాన్ని బుధవారంనాడు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె. ప్రసాదరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇక్కడ పని చేస్తూ బదిలీ అయిన షహెనాజ్ బేగం, లక్ష్మి నారాయణమ్మ, లలితమ్మ, సరోజమ్మ, వరలక్ష్మి, శ్రీదేవి, నాగమణి, బదిలీపై వెళ్లగా వారిని సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాఠశాల పూర్వ ప్రధానోపాధ్యాయులు బాల గంగాధర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు బదిలీ తప్పనిసరి అని ఇక్కడ పనిచేసిన ఉపాధ్యాయులందరూ అంకిత భావంతో పని చేశారని వారు బదిలీపై వెళ్లడం బాధాకరంగా ఉన్నా ప్రతి ఉద్యోగికి బదిలీ తప్పనిసరి అని తెలిపారు.

# జిల్లాలో నేరాల కట్టడి

**– పారదర్శకంగా ప్రజలకు సేవలు – నిందితులకు శిక్ష పడేలా చర్యలు**

**– పాత్రికేయుల సమావేశంలో జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా**

**నంద్యాల , మేజర్‌న్యూస్ బ్యూరో:** జిల్లాలో నేరాలను కట్టడి చేశామని ఎస్పీ అధిరాజ్ సింగ్‌రాణా అన్నారు. పోలీస్ అధికారుల సహకారంతో నేరాలను సమర్థవంతంగా అరికట్టామని అన్నారు. నిష్పక్షపాతంగా, పారదర్శకంగా ప్రజలకు సేవలు అందిస్తున్నామని అన్నారు. బుధవారం ఎస్పీ కార్యాలయంలో అర్ధసంవత్సరం నేర నివేదికపై పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఎస్పీతో పాటు ఏఎస్పీ, డీఎస్పీలు మందా జావలి అల్ఫోన్స్ ఐపీఎస్, రామాంజినాయక్, ప్రమోద్‌లతో ఆయన వివరాలను వెల్లడించారు. 2025 సంవత్సరంలో పోలీసులు చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. కోర్టు ట్రైల్ మానిటరింగ్ వ్యవస్థను పటిష్ట పరిచి నిందితులకు త్వరితగతిన శిక్ష పడేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. 2024లో 21 హత్యలు జరగగా, 2025లో 11 హత్యలు మాత్రమే జరిగాయని అన్నారు. ఉద్దేశ పూర్వకంగా చేయని హత్యలు 2024లో 6, 2025లో 3 జరిగాయని అన్నారు. 2024లో కిడ్నాప్‌లు 13 జరిగితే 2025లో 6, 2024లో హత్యాచార ఘటనలు 23 చోటు చేసుకోగా, 2025లో 14 జరిగాయని అన్నారు. 2024లో తీవ్ర ఘాతానేరాలు 45 జరగగా, 2025లో 27, 2024లో సాదారణ ఘాతా నేరాలు 385 జరగగా, 2025లో 319 జరిగాయని అన్నారు. ప్రాపర్టీ నేరాలకు సంబంధించి 2024లో 179,2025లో 154 జరిగాయని అన్నారు. పోలీస్ అధికారులు విజబుల్ పోలింగ్ నిర్వహిస్తూ రాత్రి, పగలు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని అన్నారు. నేరాల చేధనలో 2024లో 179 కేసులకు గాను 89 చేధించడం జరిగిందని అన్నారు. 2025లో 154 కేసులు నమోదు కాగా 96 చేధించామని అన్నారు. గత ఏడాదితో పోల్చితో చోరీ సొత్తు రికవరీ 62 శాతం పెరిగిందని అన్నారు. 2024లో మహిళల పట్ల నేరాలు 282 జరగగా, 2025లో 243, 2024లో పోక్సో కేసులు 31 కాగా, 2025లో 28 జరిగాయని అన్నారు. 2024లో ఎన్‌డీపీఎస్ కేసులు 17 నమోదు కాగా, 59 మందిని అరెస్టు చేసి 42.4 గంజాయిని స్వాధీనం చేసుకొని 6 వాహనాలను సీజ్ చేయడం జరిగిందని అన్నారు. 2025లో 9 కేసులు నమోదు కాగా 20 మందిని అరెస్టు చేసి 15 కేజీల గంజాయిని 3 వాహనాలను స్వాధీనం చేసుకున్నామని అన్నారు. రోడ్డు ప్రమాదాలు తగ్గించడానికి ప్రత్యేక దృష్టి సారించి నియంత్రించామని అన్నారు. 2024లో డ్రంగ్ అండ్ డ్రైవ్ కేసులు 1414 నమోదు కాగా, 2025లో 4330 నమోదు అయ్యాయని అన్నారు. లోక్ అదాలత్‌లో 2025లో 3696 కేసులు రాజీ మార్గంలో పరిష్కరించామని అన్నారు.శక్తి యాప్ అవగాహణ విస్తృతం చేశామని అన్నారు.సైబర్ క్రైం నేరాలు పీజీఆర్ఎస్ కేసులు తగ్గాయన్నారు. పోలీస్ సిబ్బందిసంక్షేమం కోసంప్రత్యేకచర్యలు తీసుకున్నామన్నారు.

## హామీలు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తాం

**తుగ్గలి ,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కి విజన్ కలిగిన నాయకుడు రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు అని టిడిపి రాష్ట్ర కార్యనిర్వణ రాష్ట్ర కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర, మాజీ జడ్పీ చైర్మన్ బత్తిన వెంకట రాముడులు అన్నారు. బుధవారం సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని రాం పురం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన టిడిపి నాయకులకు స్థానిక టిడిపి నాయకుడు మల్లయ్య ఘన స్వాగతం పలి కారునాయకులు గ్రామంలోఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సం దర్భంగా తుగ్గలి నాగేంద్ర, బత్తిన వెంకట


సంక్షేమ పథకాలను వివరిస్తున్న టిడిపి నాయకులు

రాముడులు గ్రామస్తులతో మాట్లాడుతూ రాష్ట్రానికి ఒక విజన్ కలిగిన నేత చంద్రబా బు నాయుడు ముఖ్యమంత్రి కావడం వల్ల అప్పుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్‌నుఅభివృద్ధి వైపు నడిపిస్తున్నాడని పేర్కొన్నారు. గత వైసీపీ పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి జరగ లేదు అన్నారు. జగన్ పాలనలో రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం జరిగిందన్నారు. దీంతో రాష్ట్రం అప్పుల ఆంధ్ర ప్రదేశ్ గా మారి అభివృద్ధి పూర్తిగా కుంటుబడిందని అన్నారు .అలాం టి రాష్ట్రాన్ని కూటమి ప్రభుత్వం అధికారం లోకి రాగానే ముఖ్యమంత్రి ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ అభివృద్ధి వైపు రాష్ట్రాన్ని పరుగులు పెట్టిస్తున్నారని తెలిపారు. ఇక మిగిలిన హామీలన్నింటిని త్వరలోనే అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్ర మంలో టిడిపి మండల కన్వీనర్ తిరుపాల్ నాయుడు, స్థానిక నాయకులు మల్లయ్య, వెంకట్రామ చౌదరి, భీమిలింగప్ప చౌదరి, మద్దిలేటి చౌదరి, మండల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలు సంతృప్తిగా ఉన్నారు

అమ్మా..! పెన్షన్ వస్తోందా?
మీ ఇంట్లో బడికెళ్లే పిల్లలెందరు?
అందరికీ తల్లికి వందనం అందిందా?
సబ్సిడీ గ్యాస్ వస్తోందా?
చౌక బియ్యం సక్రమంగా అందుతున్నాయా?

**కర్నూలు, మేజర్‌న్యూస్‌బ్యూరో :** సుపరి పాలన-తొలి అడుగు కార్యక్రమంలో కర్నూలు నగర పరిధిలోని బుధవారపేటలో బుధవారం పర్యటించిన సందర్భంగా మంత్రి టి.జి.భరత్ ఇంటింటి వద్ద నిలబడి లబ్దిదారులను ప్రశ్నలు సంధించారు. వారి నుండి సమాధానాలు రాబట్టుకున్నారు. పెన్షన్ రావడం లేదంటూ ఫిర్యాదు చేసిన వారికి మా వాళ్లు మీ సమస్య పరిష్కరిస్తారు ఆందోళన వద్దు అంటూ సౌమ్యంగా చెప్పా రు. తల్లికి వందనంలో జాబితాలో పేరున్నా తమ ఇంట్లో ఇంకా ఒకరిద్దరికి డబ్బు జమ కాలేదని ఫిర్యాదు చేసిన వారితో త్వరలోనే ఆ డబ్బు వస్తుందంటూ భరోసా ఇచ్చారు. సబ్సిడీ గ్యాస్ రాకపోతే గ్యాస్ డీలరు వద్దకు వెళ్లి పేర్లు నమోదు చేయించుకోవాలని సూచించారు. ఆగస్టు 15వ తేదీ నుండి మహిళలు ఆర్టీసి బస్సుల్లో ఉచితంగా ప్రయాణించొచ్చు. మీ కోసం ప్రభుత్వం చాలా చేస్తోంది. ఏడాది కాలంలోనే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో ముందగుడు వేస్తున్నాం అని వివరించారు.

ఈ సందర్భంగా మంత్రి టి.జి.భరత్ మాట్లాడుతూ ఏడాది కాలంలో తమ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజలు సంతృప్తి గా ఉన్నారని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 4వేల నుండి 15వేల రూపాయల వరకు పెన్షన్ ఇస్తున్నామని, గత ప్రభుత్వం ఐదేళ్లు 200 రూపాయలు పెంచుతూ పెన్షన్‌ను మూడు వేల రూపాయలకు పెంచి తే తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వెయ్యి రూపాయలు పెంచిందని చెప్పారు. తల్లికి వందనం పేరుతో పాఠశాలకు వెళుతున్న పిల్లలు ఎంత మంది ఉంటే అందరికీ డబ్బు జమ చేశామని చెప్పారు. ఇక, గ్యాస్ సిలిండర్లు సబ్సిడీ మీద ఇస్తున్నామని చెప్పారు. ఆగస్టు 15వ తేదీ నుండి మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం అందుబాటులోకి వస్తుందని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి కూడా ఇవ్వబోతున్నామని చెప్పారు. పేదలను లక్షాధికారులను చేయడమే లక్ష్యంగా పి-4 అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. సూపర్‌సిక్స్ అమలుపై వైకాపా తప్పుడు ప్రచారం చేస్తోందని ఆయన ఆరోపించారు. ఐదేళ్ల వైకాపా అరాచక పాలనతో పారిశ్రా మికవేత్తలు ఆంధ్రప్రదేశ్‌ను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టారని, చంద్రబాబు హయాంలో మళ్లీ వారు ఇక్కడకు రావడానికి ఆసక్తి చూపిస్తు న్నారని , తొలి ఏడాదిలోనే 9.50లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు ఆంధ్రప్రదేశ్‌కు వచ్చాయని ఆయన చెప్పారు. ఓర్వకల్లు పారిశ్రామిక వాడలో ఎంఎస్ఎంఇ పార్కు ప్రారంభించామని, ఎలక్ట్రిక్ వాహనాల తయారీ పరిశ్రమల రాబోతోందని, సెమీ కండక్టర్ల తయారీ పరిశ్రమ కూడా వస్తుందని ఆయన చెప్పారు. జైరాజ ఇస్పాత్ పరిశ్రమను మరింత విస్తరించబోతున్నట్లు మంత్రి టిజి.భరత్ చెప్పారు. ప్రతిష్ఠాత్మకమై న పరిశ్రమలు ఓర్వకల్లుకు తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని, త్వరలోనే భారీ పరిశ్ర మలు ఇక్కడ ఏర్పాటవుతాయని, నిరుద్యోగు లకు స్థానికంగానే ఉద్యోగాలు లభిస్తాయని ఆయన చెప్పారు. తొలి రోజు పర్యటనలో ఒక వృద్ధురాలు తనకు పెన్షన్ రావడం లేదని, వైకాపా ప్రభుత్వం తన పెన్షన్ తొలగించిందని, మళ్లీ ఇప్పించాలని డిమాండ్ చేశారు. అలాగేనంటూ మంత్రి భరత్ అక్కడి నుండి వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో కర్నూలు పార్లమెంట్ సభ్యుడు బస్తిపాటి నాగరాజు పాల్గొన్నారు.

## పోతిరెడ్డిపాడు గేట్లు మేమే ఎత్తుతాం..ఏపీ రైతు సంఘం నాయకులు




**పాములపాడు, మేజర్ న్యూస్ :** పోతిరెడ్డిపాడు గేట్లను మేమేం ఎత్తుతామని ఏపీరైతు సం ఘం నాయకులు జిల్లా సహాయక కార్యద ర్శి టి వెంకటేశ్వర్లరావు కౌలు రైతు సం ఘం ఉపాధ్యక్షుడు సోమన్న హెచ్చరించా రు. సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శ్రీశైలం ప్రాజెక్టు ప్రస్తుతం 875 అడుగులు నీటిమట్టం చేరుతుందని అయితే 851 అడుగులు నీరు దాటితే పోతి రెడ్డిపాడు రెగ్యులేటర్ ద్వారా నీటిని విడుదల చేసి వెలుగోడు గోరుకల్లు రిజర్వాయర్లు నిం పాలని అలాగే తెలుగు గంగ ఎస్ఆర్బిసి కాలువ ద్వారా అన్ని ప్రాజెక్టులకు చెరువులకు నీటిని అందించాలన్నారు నీటిపారుదల శాఖ అధికారులు ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తన ట్టుగా వ్యవహరిస్తున్నారని అన్నారు ఈనెల 4వ తేదీ లోపల పోతిరెడ్డిపాడు రెగ్యులేటర్ గేట్లను ఎత్తి నీటిని విడుదల చేయకుంటే తామే గేట్లను ఎత్తి నీటిని విడుదల చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం జిల్లా సహాయక కార్యదర్శి బాలయ్య సిఐటియు జిల్లా నాయకులు మేకల రాజు పాల్గొన్నారు

## కోయిలకొండలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం

**కృష్ణగిరి,మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని కోయిలకొండ గ్రామంలో తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న సుప రిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని పత్తికొండ మార్కెట్‌యార్డు ఛైర్మెన్ ఆలంకొండ ఎస్.కె నబీ సాహెబ్ నిర్వహించారు. పత్తికొండ ఎమ్మెల్యే



కె.యి శ్యాంకుమార్ ఆదేశాల మేరకు..తమ పార్టీ నిర్వహిస్తున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఆ గ్రామ సర్పంచ్ ఈ.లక్ష్మీ ఈశ్వరయ్యతో కలిసి గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆలంకొండ నబీ సాహెబ్ మాట్లాడుతూ తల్లికి వందనం పథకం గురించి విద్యార్థులను వారి తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు.తమ ప్రభుత్వ హయాంలో అమలు అవుతున్న పలు పథకాల గురించి ఆయన వివరించారు.ఈ కార్యక్ర మంలో మండల నాయకులు మాధాపురం యా.గురుస్వామి,బోయబొంతిరాళ్ళ రఫి సాహెబ్,గ్రామ టీడీపీ నాయకులు ఆకుల గంగన్న,మాధవ కృష్ణయ్య,బూత్‌కన్వీనర్లు, శేఖర్, హరి శంకర్ ఇంకా పలువురు నాయకులు,కార్యకర్తలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బీవీ కుమార్తె జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు



**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వరరెడ్డి కుమార్తెబీవీ. యుభాషిణిరెడ్డి 2వ జన్మదినం సందర్భం గా టీడీపీ చేనేత నాయకులు బుగిడె నాగ రాజు, పట్టణ అధ్యక్షుడు మాచాని మహేష్ ల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. శ్రీ నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో అభి షేకం అర్చన జరిపించి తీర్థ ప్రసాదాలను ఎమ్మెల్యే బీవీకుఅందించినారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు శ్రీరాములు, ఆలయ ధర్మకర్త మాచాని శివశంకర్, చేనేత నాయకులు కామర్తి. మిన్నప్ప, వెంకటేశప్ప రాజు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం మా ధ్యేయం

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నామని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బిసి జనార్దన్ రెడ్డి అన్నారు. బుధవారం కోవెలకుంట్ల మండలంలోని గుళ్లదుర్తి గ్రామంలో సుప రిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ముందుగా మంత్రి బిసి జనార్ధన్ రెడ్డికి గ్రామ ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం సూపర్ సిక్స్ పథకం కింద కూటమి ప్రభుత్వం ప్రకటించిన పథకాలపై, తమ ప్రభుత్వం ఇచ్చిన హామీలను పరిష్కరించడం జరిగిందని అన్నారు. వాటిపై ప్రజలకు మంత్రి ఇంటింటా తిరిగి అవగాహన కల్పించారు. అందరికి తల్లికి వందనం పిల్లలకు వచ్చిందా లేదా, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జరిగిన సమావేశంలో మంత్రి బిసి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ అనుభవజ్ఞుడైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు కట్టుబడి ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సంక్షేమం, అభివృద్ధి తమ ప్రభుత్వం చేపడుతుందన్నారు. గత ప్రభుత్వ పాలనలో విధ్వంసం జరిగినప్పటికి కూటమి పాలన ప్రారంభమైనప్పటి నుంచి పాలనను గాడిలో పెడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారని అన్నారు. రోడ్లపై గుంతలు లేని రాష్ట్రంగా రూ.1021 కోట్లతో రోడ్లను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. యువ నాయకుడు మంత్రి నారా లోకేష్ విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. ప్రతి విద్యార్థికి సకాలంలో పుస్తకాలు, అన్ని రకాల వసతులు అందించి న ఘనత లోకేష్‌కే దక్కుతుందన్నారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం ద్వారా సన్న బియ్యంతో నాణ్యమైన భోజనాన్ని అందించడం జరుగుతుందన్నా రు. విద్యలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చేందుకు తమ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందన్నారు. రాష్ట్రంలో డిఎస్సీ ద్వారా 16348 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపించన్నారు. గత ప్రభుత్వంలో అనేక పరిశ్రమలు రాష్ట్రం నుంచి వెళ్లిపో యాయని తమ కూటమి ప్రభుత్వం చొరవతో ఎన్నో మంచి కంపెనీలు రాష్ట్రానికి తరలివస్తున్నాయని అన్నా రు. దీంతో నిరుద్యోగ సమస్య తీరడంతో పాటు యువత కు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని అన్నారు. పోలవరం త్వరితగతిన పనులు చేయడం వల్ల రాయల సీమ రత్నాల సీమగా మారుతుందని అన్నారు. ఇందు కోసం చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవ చూపుతు న్నారని అన్నారు. గ్రామాల్లో ప్రజలు ఐక్యమత్యంగా ఉంటూ గ్రామాలను మరింత అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. ప్రజలు తమ పాలన పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత


సిసి రోడ్డును ప్రారంభిస్తున్న మంత్రి బిసి

వైఎస్ జగన్మోహన్ రెడ్డి గత పాలనలో రాష్ట్రాన్ని పూర్తిగా అప్పుల పాలు చేశారని అన్నారు. మళ్లీ ప్రజలను మోసం చేసేందుకు పాదయాత్ర చేస్తాననడం సిగ్గుచేటని అన్నారు. ఇలాంటి నాయకుడిని ప్రజలు నమ్మవద్దని అన్నారు. తమ ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలలో భాగంగా ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం, ఆగష్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం పథకంను చేపట్టడం జరుగుతుందన్నారు. ఆగష్టు నెలలో అన్నదాత సుఖీభవ కింద రైతులకు ఆర్థిక సాయం అందించడం జరుగుతుందన్నారు. అభివృద్ధి చేసే ప్రభుత్వాన్ని ప్రజలు గుర్తించాలని అన్నారు.

పలు అభివృద్ధి పనులు ప్రారంభం

గుళ్లదుర్తి గ్రామంలో బుధవారం రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బిసి జనార్దన్ రెడ్డి పలు అభివృద్ధి పనులను లాంఛనంగా ప్రారంభించారు. గ్రామంలో రూ.7 లక్షలతో నిర్మించిన ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్, రూ.20 లక్షలతో సిసి రోడ్లు, డ్రైనేజీలను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన మౌళిక వసతులు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతుందన్నారు. ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించేందుకు సొంత నిధులు వెచ్చించి మినరల్ వాటర్ ప్లాంట్‌ను నిర్మించడం జరిగిందన్నారు. గ్రామంలోకి వెళ్లే ప్రధాన రహదారి నిర్మించాలని ప్రజలు వినతిపత్రం ద్వారా తెలియజేయడంతో నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. వంతుల వారిగా గ్రామంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వరప్రసాద్ రావు, ఇన్‌చార్జ్ తహశీల్దార్ పవన్ కుమార్ రెడ్డి, డిఆర్‌డిఈ నాగ శ్రీనివాసులు, పిఆర్ఏఈ చెంచయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సాయికృష్ణ, వెలుగు ఏపీఎం శేఖర్, టీడీపీ నాయకులు శ్రీనివాసులు రెడ్డి, రవిప్రకాష్ రెడ్డి, వ్యక్తిగత పిఏ మురళీమోహన్ రెడ్డి, గువ్వల సుబ్బారెడ్డి, కంపమల్ల చిన్న వెంకటసుబ్బారెడ్డి, ఒక్లంపాడు జగదీశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కలుగొట్ల నాగార్జున్ రెడ్డి, తదితర నాయకులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉద్యానవనాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి



మొక్కకు నీరు పోస్తున్న మంత్రి, ఎంపి, కమీషనర్



పార్కులో సరదాగా ఊయల ఊగుతున్న మంత్రి, ఎంపి

### – రాష్ట్ర మంత్రి టీజీ భరత్

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** నగరంలోని ఉద్యాన వనాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అధికారుల ను ఆదేశించారు. బుధవారం 16 వ వార్డు బుధవాం పేటలోని దామోదరం సంజీవయ్య మైదానంలో నడకబాట, ఓపెన్ జిమ్, కిడ్స్ ప్లే ఎక్యూప్‌మెంట్స్, పచ్చదనం, సుందరీకరణ పనులను మంత్రి టీజీ భరత్, ఎంపి బస్తిపాటి నాగరాజు, నగరపాలక కమీషనర్ యస్ రవీంద్రబాబులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ బుధవారపేట ప్రాంతంలో జనాభా ఎక్కువ ఉన్నప్పటికీ సేద తీరేందుకు ఒక్క అహ్లాదకరమైన ప్రదేశం లేదని, దీనిని దృష్టిలో ఉంచుకుని చేపల గుంత మైదానంలో రూ.31.4లక్షలు వెచ్చించి అభి వృద్ధి చేశామన్నారు. నగర పరిధిలో అన్ని పార్కుల అభివృద్ధికి కృషి చేస్తామని, ప్రాధాన్యత క్రమంలో ప్రజా సమస్యలు పరిష్కరిస్తున్నట్లు పేర్కొ న్నారు. నగర పరిధిలో పచ్చదనం పెంపునకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించామని, ఈ వర్షాకా లంలో 4,800మొక్కలు కార్పొరేషన్ ద్వారా నాటిం చినట్లు మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక కార్పొ రేటర్ యస్ శివమ్మ, డిప్యూటీ కమీషనర్ సతీష్‌రెడ్డి, ఇంచార్జ ఎస్‌ఈ శేషసాయి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్‌రెడ్డి, డిఈఈ మనోహర్ రెడ్డి, ట్రైనీ ఏఈ రాంమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# హిందూ వ్యతిరేక సమాజంగా రెడ్లను చిత్రిస్తున్నారు

- అనవసరంగా ఆర్‌ఎస్‌ఎస్ పేరు లాగుతున్నారు
- రెడ్లలో సంఘ కార్యకర్తలున్నారు
- సోషల్ మీడియలో ప్రచారం చేస్తున్న వారి పై చర్యలు తీసుకోండి
- జెసి, డిఎస్పీలకు వినతిపత్రాలు సమర్పించిన నేతలు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** రెడ్డి సామాజిక వర్గాన్ని హిందూ వ్యతిరేక శక్తులుగా చిత్రీకరిస్తూ సోషియల్ మీడియాలో తప్పుడు ప్రచారం జరుగుతోందని, అసత్య ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఆంధ్ర ప్రదేశ్ రెడ్డి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బిర్రు ప్రతాపరెడ్డి, జిల్లా అధ్యక్షుడు పల్లె శ్రీధర్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం వారు జిల్లా జాయింట్ కలెక్టర్ నవ్య, కర్నూలు డిఎస్‌పి బాబుప్రసాద్‌లను కలిసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. సోషియల్ మీడియాను వేదికగా చేసుకుని తప్పుడు ప్రచారం చేస్తూ, శాంతి భద్రతలకు భంగం కలిగించేలా జరుగుతున్న కుట్రలను సహించబోమని వారు హెచ్చరించారు. దుష్ప్రచారంలోకి ఆర్‌ఎస్‌ఎస్‌ను అనవసరంగా లాగుతున్నారని, రెడ్డి సామాజిక వర్గంలో వందలాది మంది ఆర్‌ఎస్‌ఎస్‌లో స్వయం సేవకులుగా,



జేసీకి వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

నాయకులుగా ఉన్నారని వారు చెప్పారు. కుల విద్వేషాలు రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేస్తున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ దుష్ప్రచారం తమ మనోభావాలను దెబ్బ తీస్తోందని, దీన్ని ఆపాలని వారు కోరారు. అధికారులను కలిసిన వారిలో తూముకుంట ప్రతాపరెడ్డి, ఇన్నెం రజనీకాంత్‌రెడ్డి, రాధారెడ్డి, సింగం సోమశేఖరరెడ్డి, హరినాథ్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, సూరారెడ్డి, మధుసూధనరెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, వినీష్‌రెడ్డి, చల్లా శేషరెడ్డి, కోట్ల తిమ్మారెడ్డి, శేఖర్‌రెడ్డి, రాంకీ కిషోర్‌రెడ్డి, నాగిరెడ్డి, రాజేశ్వరరెడ్డి తదితరులు ఉన్నారు.

# పిఎంఎస్‌బివై, పిఎంజెజెబివై పథకాల కింద క్లెయిమ్ మొత్తాలు పంపిణీ




క్లెయిమ్ చెక్‌లను పంపిణీ చేస్తున్న దృశ్యం

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** భీమా చేసుకున్న కుటుంబాలకు మద్దతుగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన మహత్తర కార్యక్రమం ప్రకారం ప్రధానమంత్రి సురక్షా భీమా యోజన (పిఎంఎస్‌బివై), ప్రధాన మంత్రి జీవన్‌జ్యోతి భీమా యోజన(పిఎంజెజెబివై) కింద లబ్దిదారులకు క్లెయిమ్ మొత్తాల పంపిణీ చేయబడిందని ప్రాంతీయ అధికారి పి నరసింహరావు, బ్రాంచ్ మేనేజర్ రాజనీలు అన్నారు. బుదవారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా న్యూఆర్టీసి బస్టాండ్ బ్రాంచ్‌లో శాంతియుతంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భీమా పొందిన కె పరమేష్, గీతా మహలక్ష్మి కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.2లక్షలు చొప్పున చెక్కులను అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపత్కాలంలో ఆర్థికంగా బలహీనంగా ఉన్న వర్గాలకు ఆర్థిక భద్రతను అందించడంలో ఈ కేంద్ర ప్రభుత్వ భీమా పథకాలు కీలకపాత్ర పోషిస్తున్నాయన్నారు. అర్హులైన ప్రతిఒక్కరికి భవిష్యత్తులో కూడా మద్దతు కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. లబ్దిదారులు తమ క్లెయిమ్‌లను వేగంగా, దయాభావంతో పరిష్కరించినందుకు అధికారులు, బ్యాంకు సిబ్బంది పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రతి అడుగు ప్రజాసంక్షేమం కొరకే

### – ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి



డోర్ టూ డోర్ ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే కోట్ల, కూటమి నాయకులు

**డోన్, మేజర్‌న్యూస్ః** కూటమి ప్రభుత్వం వేసే ప్రతి అడుగు ఆంధ్రప్రదేశ్ ప్రజల సంక్షేమం కొరకేనని, ఎన్ని అడ్డంకులు వచ్చినా ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి అన్నారు. సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టణంలోని ఇందిరానగర్‌లో డోర్ టూ డోర్ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి పాల్గొని ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను ప్రజలకు అందిస్తూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేత పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, టిడిపి నాయకులు, ఇందిరానగర్ టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** మండలంలోని వేల్పనూరు గ్రామంలోని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి స్వగృహం వద్ద సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు బుధవారం ఎమ్మెల్యే అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా భరోసా కల్పిస్తుందన్నారు. నియోజకవర్గానికి చెందిన 32 మంది లబ్ధిదారులకు రూ.34 లక్షల చెక్కులను అందజేశారు. ప్రాణాపాయ స్థితిలో అనారోగ్యం బారినపడిన నిరుపేదలకు ఈ పథకం వరం లాంటిదన్నారు.

# వైసీపీ నాయకులకు చెప్పు దెబ్బలు.. బైరెడ్డి శబరి

- వైసీపీ నేతలు ఊపిరి పీల్చుకోండి
- రౌడీ రాజకీయాలు చెయ్యొద్దు
- సీఎం చంద్రబాబుతో అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీట
- తొలి అడుగు దామగట్లలో పాల్గొన్న ఎంపీ బైరెడ్డి శబరి
- వైసీపీ నేతలపై ఘాటు విమర్శలు చేసిన నంద్యాల ఎంపీ

**నందికొట్కూరు రూరల్ మేజర్ న్యూస్ :** వైసీపీ నాయకులు చెత్త రాజకీయాలు చేయడానికి మళ్లీ వస్తున్నారని ప్రజలను మభ్య పెట్టడానికి మళ్లీ మోసం చేయడానికి తిరుగుతున్నారు అంటే ఎవరు నమ్మరు ప్రోత్సహించరు కూడా పాదయాత్ర చేస్తే కచ్చితంగా ప్రజల చెప్పు దెబ్బలు పడతాయని నంద్యాల ఎంపీ నంద్యాల పార్లమెంటు సభ్యురాలు , లోక్ సభ టిడిపి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ బైరెడ్డి శబరి ఘాటుగా విమర్శించారు. బుధవారం మండల పరిధిలోని దామగట్ల గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సుపరిపాలన లో తొలి అడుగు భాగంగా నంద్యాల పార్లమెంటు సభ్యురాలు బైరెడ్డి శబరి, నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షుడు , తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్, టిడిపి నియోజకవర్గ పరిశీలకులు దేవళ్ల మురళీ ,గ్రామ టిడిపి నాయకులు మొల్ల హుస్సేన్ మియా ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదైనా సందర్భంగా ప్రజలకు నెరవేర్చిన హామీలను ఇంటింటికి వెళ్లి తల్లికి వందనం , దీపం పథకం, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ తదితర పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ముందుగా నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి కి గ్రామ ప్రజలు టిడిపి నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో తల్లికి వందనం పథకం ద్వారా అకౌంట్ లో నగదు జమ కావడంతో తల్లుల కళ్ళల్లో చెప్పలేని ఆనందం సంతోషం వ్యక్తం అవుతుందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం పెన్షన్ పెంచుతామని, 250 రూపాయలు పెంచడానికి ఐదు సంవత్సరాలు పట్టిందన్నారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్ ఒక్కసారిగా 4000 వేలు ,దివ్యాంగులకు 6000, తల్లికి వందనం పథకం కింద 15000, దీపం పథకం కింద మూడు గ్యాస్ సిలిండర్ లు, ఇవ్వడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. వైసీపీ నాయకులు ప్రెస్ మీట్ లు పెట్టి ఏదేదో మాట్లాడుతున్నారని కనీసం ప్రజల్లో తెలుగుదేశం ప్రభుత్వం పైన పరిపాలన ఎలా ఉంది అనేది ముందుగా మీరు తెలుసుకుంటున్నారా.. మామూలుగా అక్కడ ఉండి ప్రెస్ మీట్ లు పెట్టడం కాదు.. ఒకరు అంటారు.. ఊపిరి పీల్చడం అంట వదలడం అంటా.. వైసీపీ నాయకులు ముందర ఊపిరి పీల్చుకోండి.. వదలొద్దు..? నాలుగు సంవత్సరాల తర్వాత కాళ్లు చేతులు బాగా ఉంటే ఊపిరి పీల్చుకొని మాతో పోటీకి రావాలని తెలిపారు.అభివృద్ధి దిశగా ముందుకు వెళ్తున్నామని , ఐదు సంవత్సరాల్లో మీరు ఎందుకు అభివృద్ధి చేయలేకపోయారని ప్రశ్నించారు. ఏడాది కాలంలో అభివృద్ధి, సంక్షేమ ప్రజలకు అందుతుంటే వైసీపీ నేతలు ఎందుకు నోరు మెదుపుతున్నారు అంటూ మీరు ఐదు సంవత్సరాలలో ప్రజలకు ఏం చేశారో చెప్పి తిరగాలని అంతేకానీ రౌడీ రాజకీయాలు చేయవద్దన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డికి చెప్పేది ఒకటే మీరు నీతిగా రాజకీయం చేయండి మీరు.. ఐదు సంవత్సరాలు బాగా చేశారు అనుకుంటే ..ఐదు సంవత్సరాలు ఏమి చేశారో చెప్పి తిరగండి




సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ

అంతేగాని రౌడీ వెధవలను, రౌడీలను వెంట వేసుకొని రౌడీ రాజకీయాలు తీసుకువచ్చి , రౌడీ రాజకీయాలను ప్రోత్సహిస్తే ఎవరు ఊరుకోరు అంటూ ఆమె వైసీపీ నేతలను హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి కాకర వాడ చిన్న వెంకటస్వామి ,నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, మాజీ జిల్లా తెలుగు యువత అధ్యక్షులు పోతుల రఘురామిరెడ్డి, గ్రామ టిడిపి నాయకులు మాజీ సర్పంచ్ గొల్ల కృష్ణ ,శైలజ , బాలకుట్టు ,నర్రా హుస్సేన్ నయ్య, కిషోర్, నల్లమల ఏసన్న , పైపాలెం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.